స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 114 | శుక్రవారం, సెప్టెంబర్ 11, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 114 | FRIDAY, SEPTEMBER 11, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


**పదవి ఇచ్చేది అధిష్ఠానం.. రేవంత్‌రెడ్డి కాదు**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు 2

## బీఆర్ఎస్ కుట్రలను
# తిప్పికొట్టండి



• అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకుంటోంది • అధికారం పోయినా అహంకారం పోలేదు • వారి కుట్రలను సమర్థంగా ఎదుర్కోవాలి • ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి • బీఆర్ఎస్‌పైనే ప్రజల్లో వ్యతిరేకత ఉంది • కాంగ్రెస్‌కు నష్టం చేసేందుకు కుట్రలు • బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డి ధ్వజం! • సభ్యుల పనితీరే గెలుపునకు మూలం • తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం • 'సర్'పై అందరూ అప్రమత్తంగా ఉండండి • సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం • అసెంబ్లీ ఘటనపై సర్కార్ ఫ్లాష్ సర్వే..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ అసెంబ్లీ వేదికగా అధికా ర కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరఎస్ మధ్య రాజకీయ వివాదం మరింత వేడెక్కింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం లో ఇటీవల అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న పరిణామా లు, ప్రతిపక్షాల వ్యవహారశైలి, ప్రభుత్వ భవిష్యత్ వ్యూహంపై కీలకంగా చర్చించి నట్లు సమాచారం. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరి గిన పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం ని ర్వహించినట్లు చెబుతున్న ఓ ఫ్లాష్ సర్వే ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మె ల్యేల ముందు మిగతా 2లో..



## రివ్యూలు కాదు..
# రిజల్ట్స్ కావాలి

• ఆలోచనలతో పాటు.. అమలూ ఉండాలి • వన్ స్టేట్'వన్ విజన్'వన్ టీమ్'వన్ మిషన్.. అదే స్వర్ణాంధ్ర • రియాక్టివ్ నుంచి ప్రోయాక్టివ్ దిశగా అధికారులు పనిచేయాలి • జిల్లాకు 25, నియోజకవర్గానికి 10'15 ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి • జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, (వార్త వేదిక సూర్య):

శాఖలు, అంశాలపై గంటల తరబడి రి వ్యూలు చేయడం కాదు.. రిజల్ట్స్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాల యంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగో లు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక నుంచి తప్పనిసరి కావాలన్నా రు. ఓనర్షిప్ తీసుకోగలిగితేనే... లీడర్షిప్ ఇ వ్వగలరంటూ అంటూ మంత్రులకు, అధికా రులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ము ఖ్యమంత్రి మాట్లాడుతూ..."27 నెలల్లో అనేక వ్యవస్థాగత మార్పులు మిగతా 2లో..





## ఐలమ్మ పోరాట స్ఫూర్తిని యువత
# కొనసాగించాలి

**అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడటమే ఆమెకు నిజమైన నివాళి: మంత్రి వాకిటి శ్రీహరి**

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ సాయుధ పోరాట యోధు రాలు, బహుజనుల హక్కుల కోసం ధైర్యం గా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూ ర్తిని నేటి యువత కొనసాగించాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సమాన త్వం కోసం పోరాడటమే ఐలమ్మకు నిజమై న నివాళి అని అన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కా ర్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ మిగతా 2లో..

## కొండల్ రెడ్డికి అక్రమ
# భూకేటాయింపులు

• నిబంధనలకు విరుద్ధంగా భూముల కేటాయిపు • రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని ఇచ్చారు • ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు • బినామీ కంపెనీల లబ్ధికోసమే సిఎం పనిచేస్తున్నారు • 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన'తో అక్రమ ఒప్పందాలు • ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో అంత దోపిడీ • సొంత తమ్ముళ్లకు వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోన్న ప్రభుత్వం • నిజాయతీ ఉంటే వెంటనే కేంద్రం స్పందించాలి • సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు వెలికితీయాలి • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు • రేవంత్ రెడ్డికి సొంత ఊరి నుంచే కౌంట్‌డౌన్ షురూ • ఫ్యూచర్ సిటీలో కొండల్ రెడ్డి భూముల పరిశీలన • ఫ్యూచర్ సిటీ భూముల వద్ద తీవ్ర ఉద్రిక్తత.. • కేటీఆర్, హరీశ్ రావు ఆధ్వర్యంలో భారీ నిరసన!



హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సోదరుడు కొండల్ రెడ్డికి చెందిన షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని కట్టబెట్టారని, ఈ భూదోపిడీని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించినందుకే బీఆరఎస్ ఎమ్మెల్యేలను వరుసగా సస్పెండ్ చేశారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. టెస్సరాక్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించిన భూములను పరిశీలించేం దుకు బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు నేతృత్వంలోని బీఆరఎస్ ఎమ్మెల్యేల మిగతా 2లో..



## నూతన శకంలోకి
# లైఫ్ సైన్సెస్

• పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా అడుగులు • 2,000కు పైగా కంపెనీలతో ఎకోసిస్టమ్ • వ్యాక్సిన్ల తయారీలో గ్లోబల్ లీడర్‌గా హైదరాబాద్ • మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు • లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణల్లో నూతనాధ్యాయం • ఎంఎస్‌డీ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

2 లో..

# ఉద్యోగుల
## పక్షాన ఉంటా..

• ఆరు డీఏలు త్వరలో ప్రకటిస్తాం
• పీఆర్సీ నివేదికను వెంటనే అందాలి
• డీఏలపై సీఎం రేవంత్ కీలక హామీ
• సమస్యలపై సీఎంతో జేఏసీ చర్చలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభు త్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉ ద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీ సుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్ లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు. పీఆర్సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెల కొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీ ఎం దృష్టికి తీసుకెళ్లారు. మిగతా 2లో..

## ఎల్‌నినో కాదు..
# రేవంత్ తెచ్చిన కరవు

• నీళ్లు ఉండి కూడా మోటార్లు నడపలేని దుస్థితి • ఏపీకి నీళ్లు తరలుతుంటే తెలంగాణ రైతాంగానికి నీళ్లు లేవు • మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

కండ్ల ముందు నీళ్లు పారుతున్నా పొలాలకు సాగునీరు అం దించలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొందని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యంతో వచ్చిన కరువని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి కృష్ణా జలాలను ఎత్తకుండా మహబూబ్‌నగర్ ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారని మండి పడ్డారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు పంప్‌హౌస్ లో ఐదు మోటార్లను 24 గంటలూ నడపాల్సి ఉండగా కేవలం రెండు మోటార్లనే నడుపుతున్నారని హరీశ్‌రావు అన్నారు. అవి కూడా ఆన్–ఆఫ్ పద్ధతిలో సగటున రోజుకు 11 గంటలే పని చేస్తున్నాయని తెలిపారు. రోజుకు 1,600 క్యూసెక్కుల నీరు రా వాల్సిన చోట 700 క్యూసెక్కులు మిగతా 2లో..



## భక్తుల సంక్షేమానికి టీటీడీ
# కీలక నిర్ణయాలు

• శ్రీవారి భక్తులకు రూ.10 లక్షల ప్రమాద బీమా.. సహజ మరణానికి రూ.2లక్షల సాయం • అన్నప్రసాద వ్యర్థాలతో బయోగ్యాస్.. • లడ్డూ తయారీకి 400 మంది అదనపు సిబ్బంది

తిరుమల–(వార్త వేదిక సూర్య):



భక్తుల సంక్షేమం, ఉద్యోగుల ప్రయో జనాలు, తిరుమల పరిశుభ్రత, సేవల మె రుగుదల, ఆలయాల అభివృద్ధికి ప్రాధా న్యతనిస్తూ టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలకమం డలి సమావేశం అనంతరం నిర్ణయా లను వెల్లడించారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భ క్తులకు దేశంలో తొలిసారిగా ఎల్ఐసీ ద్వా రా గ్రూప్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిం చేందుకు టీటీడీ నిర్ణయించింది. ప్రమాదవశాత్తు భక్తుడు మరణిస్తే ప్రస్తుతం అందుతున్న రూ.3 లక్షల బీమా పరిహారాన్ని రూ.10 లక్షలకు పెం చనున్నారు. అలాగే తిరుమలలో సహజ మరణం సంభవించిన భక్తుల కుటుంబాలకు రూ.2లక్షల ఆర్థిక సాయం అందించే గ్రూప్ ఇన్సూరెన్స్ పథ కానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం ఎల్ఐ సీకి టీటీడీ నిధుల నుంచి రూ.2.12 కోట్లు చెల్లిం చేందుకు నిర్ణయించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం, జాతీయ పెన్షన్ మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 114
శుక్రవారం
11 సెప్టెంబర్, 202

## ఉద్యోగుల పక్షాన ఉంటా..

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆరఈఎసఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె.గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు. ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై టీఆరఈఎసఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీఆరఈఎసఏ గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఉన్నారు.

## భక్తుల సంక్షేమానికి టీటీడీ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

విధానం పరిధిలోని పెన్షనర్లు, వారి కుటుంబాలకు ఉద్యోగుల ఆరోగ్య పథకం సౌకర్యం కల్పించేందుకు రూ.2కోట్ల యాజమాన్య వాటాకు పాలకమండలి ఆమోదం తెలిపింది. తిరుమలలోని అన్నప్రసాద కేంద్రం, క్యాంటీన్లు, హోటళ్ల నుంచి వెలువడే ఆహార వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ తయారు చేసి తిరిగి అన్నప్రసాద కేంద్రానికి సరఫరా చేయనున్నారు. ఇండియన్ ఆయిల్ సంస్థ సహకారంతో బయోగ్యాస్ ప్లాంట్ నిర్వహణను జీపీఎస్ రెన్యువబుల్స్‌కు రూ.2.80 కోట్లతో అప్పగించేందుకు ఆమోదం తెలిపారు. శ్రీవారి పోటులో లడ్డూల తయారీని మరింత వేగవంతం చేసేందుకు 400 మంది అదనపు పోరుగు సేవా సిబ్బందిని నియమించేందుకు ప్రభుత్వ అనుమతి కోరుతూ ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. టీటీడీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 48 మంది ఉద్యోగుల వేతనాలను పెంచేందుకు పాలకమండలి నిర్ణయించింది. తిరుమల పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు అదనపు సిబ్బందికి రవాణా ఛార్జీల కింద మూడేళ్లకు రూ.1.60 కోట్లు మంజూరు చేయనున్నారు. గత ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో ఎఫ్ఎంఎస్‌లో విధులు నిర్వహించిన కార్మికులకు లడ్డూ, వడ ప్రసాదాలను అందించేందుకు నిర్ణయించారు. నారాయణవనం శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం ఏర్పాటు చేసేందుకు పాలకమండలి ఆమోదం తెలిపింది. భక్తుల భద్రత, సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ, తిరుమల పరిశుభ్రతతో పాటు ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తిని యువత కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక సలహాదారు వి.హనుమంతరావు, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘ నంగా నివాళులర్పించారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షే మానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోం దని తెలిపారు. చాకలి ఐలమ్మ సేవలు, పోరా ట స్ఫూర్తికి గౌరవంగా మెడికల్ కాలేజీకి ఆమె పేరు పెట్టినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బీసీల జనాభాను కూడా కచ్చితంగా లెక్కించాలని పొన్నం ప్ర భాకర్ అన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపది కన న్యాయం జరగాలంటే కచ్చితమైన గణాంకాలు అవసరమని పేర్కొన్నారు. ఐలమ్మ వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. చాకలి ఐలమ్మ బహుజనులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకురాలని మంత్రి వాకిటి శ్రీహ రి కొనియాడారు.

## పదవి ఇచ్చేది అధిష్ఠానం.. రేవంత్‌రెడ్డి కాదు

హైదారాబాద్, (వార్త వేదిక సూర్య):

సీఎం, తాను ఎప్పుడూ తిట్టుకోవాలని కొందరి చూస్తున్నారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. సీఎంతో తనకు భిన్నాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయ న్నారు. మంచి జరిగితే మంచి, చెడు జరిగితే చెడు అని చెప్పడం తన నైజమని వివరిం చారు. అసెంబ్లీలో సీఎల్పీ సమావేశం అనం తరం ఆయన మీడియా చిట్?చాట్ నిర్వ హించారు. మంత్రి పదవి కోసం రాజీప డినట్లు ప్రచారం చేస్తున్నారని, కానీ కలిస్తే కాంప్రమైజ్, కలవకపోతే గ్యాప్ పెరిగిందని ప్రచారం చేయడం సరికాదన్నారు. మంత్రి పదవి ఇచ్చేది అధిష్ఠానం కానీ రేవంత్‌రెడ్డి కాదని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలపై ప్రభుత్వం.. ఫ్లాష్ సర్వే చేయించిందని సీఎం రేవంత్‌రెడ్డి సమావేశంలో తెలిపారు. ఆ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించలేదని.. బదులుగా బీఆరఎస్ నేతల వ్యవహా రశైలినే ప్రజలు తప్పుబట్టినట్లు తేలిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీన అసెంబ్లీ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివాదం.. ఎర్రవల్లిలో చోటుచేసుకున్న శుద్ధీకరణ కార్యక్రమం వంటి అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశం లో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ ఘటనలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా ఎమ్మెల్యేలకు వివరించినట్లు తెలుస్తోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆరఎస్ అసెంబ్లీ కార్యకలాపాలను సజావుగా సాగనివ్వకుండా కుట్ర చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించినట్లు సమాచారం. మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఫామ్‌హౌస్‌లో సమావేశమై సభను అడ్డు కునే వ్యూహాన్ని రూపొందించారని ఆయన విమర్శించినట్లు తెలుస్తోంది. అధికారం కోల్పోయినప్పటికీ బీ ఆరఎస్ నేతలు తమ అహంకార వైఖరిని మార్చుకో లేదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు సమా చారం. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించారని.. మహిళా పోలీసు అధికారుల ఎదుట టీషర్టులు విప్పడం వంటి ఘట నలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించినట్లు తెలుస్తోంది. అలాగే శాసనసభాపతిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని సీఎం పేర్కొన్నట్లు సమాచారం. అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాలను ఎదుర్కొని ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లను రేవంత్‌రెడ్డి అభినందించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేల పనితీరుపైనా సీఎం రేవంత్‌రెడ్డి సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ప్రజలు అప్పగించిన పదవిని బాధ్యతగా నిర్వహిం చాలని, అసెంబ్లీ జరిగే అన్ని రోజుల్లో సభ్యులు పూర్తి స్థాయిలో హాజరై చర్చల్లో పాల్గొనాలని సూచించినట్లు తెలుస్తోంది. తమ తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సభలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేలకు సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యేల వ్యక్తిగత పనితీరు, ప్రవర్తన భవిష్యత్ రాజకీయ విజయాలపై ప్రభావం చూపుతుందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించినట్లు తెలుస్తోంది. మొదటిసారి ఎన్ని కైన ఎమ్మెల్యేల ప్రవర్తన రెండోసారి గెలుపుపై ప్రభా వం చూపుతుందని.. వ్యక్తిగత పనితీరే గెలుపు, ఓట ములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి శాసన సభ్యులకు సూచించారు. కాంగ్రెస్ నుంచి రాజకీయంగా ఎదిగి ప్రస్తుతం ఆ పార్టీపై విమర్శలు చేస్తున్న కొందరు నేతల వ్యవహారశైలిని కూడా సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోతే సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి వంటి నేతలు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా అని ఆయన ప్రశ్నించినట్లు సమాచారం. పోలీసు సిబ్బందిపై జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ.. కేటీఆర్‌కు పోలీసు అధికారుల్లో రేవంత్‌రెడ్డి కనిపిం చినట్లుగా ఉందని, అందుకే వారిపై అంత ఆగ్రహం తో వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నట్లు సమాచారం. తెలంగా ణ నమూనాలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సూచించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కులగణన ద్వారా వచ్చిన అంశాలను జాతీయ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. దీనిపై పార్టీ ప్రజాప్రతినిధులు విస్తృతంగా మాట్లాడాలని సీఎం సూచించినట్లు సమాచారం. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎసఐఆర్) పేరుతో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించినట్లు సమాచారం. మరోసారి ఎమ్మెల్యేగా గెలవాల ని భావించే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పరిరక్షణ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది. దేశంలో వయోజనుల జనాభా, ఓటర్ల జాబితాలో నమోదైన ఓట్ల మధ్య వ్యత్యాసాన్ని ప్రస్తా విస్తూ సీఎం రేవంత్ రెడ్డి పలు ప్రశ్నలు లేవనెత్తినట్లు సమాచారం. అయితే ఈ అంశంపై ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ ఆరోపణలేనని.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన తుది నిర్ణయాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరుగుతాయని గమనించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో అమలు చేసిన అభివృ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేం దుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు సూచించినట్లు సమాచారం. ప్రభు త్వం చేపట్టిన కార్యక్రమాలు, తీసుకున్న నిర్ణయాల పై ప్రజలకు విస్తృతంగా వివరించాలని, వాటి ఫలి తాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలుస్తోంది. వెయ్యి రోజుల పాలనలో ఎమ్మెల్యేలు అందించిన సహకారానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

# రివ్యూలు కాదు.. రిజల్ట్స్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశాం. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. 28 కొత్త పాలసీలతో అవకా శాలను అన్ లాక్ చేశాం. రియాక్టివ్ గవర్నెన్స్ నుంచి ప్రో యాక్టీవ్ గవర్నెన్స్‌కు వెళ్లాలి. ఫైల్ పెండింగ్ అంటే అభివృద్ధి పెండింగే. ఫిర్యాదు పెండింగ్ అంటే ప్రజలకు న్యాయం పెండింగ్. విజన్ ఉన్నా.. దాన్ని అమలు చేయకుంటే... అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి. ఇ ప్పుడు కాలం మారింది... పనిచేస్తేనే సరిపో దు.. ఫేక్ ప్రచారాలకు కౌంటర్ కూడా ఇవ్వా లి. ఫేక్ ప్రచారం చేస్తుంటే లీడ్ తీసుకుని రియాక్ట్ అవ్వాలి. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు...వాస్తవాలు చెప్పాలి. రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొత్తంగా 12 గంటలు జరుగుతుంది... ఇది చాలా కీలకం. సమస్యను దాచిపెడితే పెద్దది అవుతుంది... ఓ పెన్‌గా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధా రణ పరిపాలన కాదు.. ప్రజలు మెచ్చే సుపరి పాలన కావాలి. శాఖలు పోటీ పడాలి. జిల్లాలు పోటీ పడాలి. సెక్రటరీలు పోటీ పడాలి, కలెక్టర్లు పోటీ పడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ షేర్ చేసుకుందాం...బెస్ట్ పాలసీలు అమలు చేద్దాం. వన్ స్టేట్'వన్ విజన్'వన్ టీమ్'వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర."అని ముఖ్యమంత్రి అన్నారు. సేవల్లో నాణ్యత పెంచాలి. గతంలో 50 ఏళ్లలో చేసే అభివృద్ధిని ఇప్పుడు 10'15 ఏళ్లలోనే సాధించేందుకు ఆస్కారం ఉంది. మనకు వనరులు ఉన్నాయి. టెక్నాలజీ అందుబాటులో ఉంది. అవకాశాలను అన్ లాక్ చేయండి... అభివృద్ధి సాధించండి"మనకు ఉన్న అవకాశాలను అన్‌లాక్ చేయగలిగాం. ప్రతి శాఖలోనూ సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రతి జిల్లాలోనూ 25 టాప్ ప్రాజెక్టులను గుర్తించాలి... నియోజకవర్గానికి 10'15 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి అభివృద్ధి చేయాలి. జిల్లాల్లో గ్రోత్ ఇంజన్లను గుర్తించి దానికి అనుగుణంగా సంపద, ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి. కోనసీమ కొబ్బరికి, వరికి ఫేమస్ కానీ ఇప్పుడు ఆదాయంలో వెనుకపడింది. నూతన ఆదాయ మార్గాల్ని అన్వేషించాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ఏలూరు జిల్లా ఇప్పుడు అత్యుత్తమ జిల్లాగా మారింది. అందుకే అవకాశాలను అన్ లాక్ చేయాలని పదేపదే చెబుతున్నాను. ప్రతిస్పందించే పాలన ద్వారా సుపరిపాలన అందించాలి. క్షేత్ర స్థాయిలో ప్రజలను కలవాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారంపై సత్వరం స్పందించాలి. జిల్లా కలెక్టర్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. మంచి జ్ఞాపకాలను మిగుల్చుకోవాలి. మా హయాంలో పలానా జిల్లాలో ఈ పని చేశామని ప్రతి కలెక్టర్ గర్వంగా చెప్పుకునేలా పని చేయాలి. రియాక్టివ్ గవర్నెన్స్ కంటే ప్రో యాక్టివ్ గవర్నెన్స్ ఉండాలి. ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయంటే అంటే అభివృద్ధి'పాలన పెండింగ్ లో ఉన్నట్టే. ప్రభుత్వ సేవలు సక్రమంగా అందినప్పుడే ప్రజల నుంచి సానుకూల స్పందన ఉంటుంది. నాకు పరిపాలన కంటే సుపరిపాలన ముఖ్యం. మంత్రులు, అధికారులు, కలెక్టర్లు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో.. అభివృద్ధి సాధించే విషయంలో పోటీ పడాలి."అని ముఖ్యమంత్రి వివరించారు.

### నెలవారీ నివేదికలతో అభివృద్ధి ప్రయాణం

"ప్రతి నెలా ఆర్థిక నివేదికను విడుదల చేసి ఎప్పటికప్పుడు లక్ష్యాలను బేరీజు వేసుకుంటున్నాం. ప్రతి మడు నెలలకూ జీఎస్డీపీని కూడా లెక్కించి ప్రగతిలో ఎక్కడ ఉన్నామో చూస్తున్నాం. 2022'23 బేస్ ఇయర్‌గా ప్రస్తుత ధరలకు అనుగుణంగా 13.44 శాతం వృద్ధి రేటు నమోదైంది. తయారీ రంగంలోనూ అభివృద్ధి నమోదు అయ్యింది. జీఎస్టీ వసూళ్లు కూడా గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.25,450 కోట్ల మేర పెరిగాయి. రెవెన్యూ శాఖలో సంస్కరణల్ని అమలు చేస్తున్నాం. 120 ఏళ్ల నాటి భూ సమస్యల్ని కూడా పరిష్కరిస్తున్నాం. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేసే బాధ్యత మనందరిది. పాలన అంటే గుడ్డిగా పనిచేయటం కాదు. వినూత్న ఆలోచనలు చేయాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలి. బెస్ట్ పాలసీలు తెచ్చి ప్రభుత్వ సేవలను సులభతరం చేయాలి. కొత్త ఆలోచన' కొత్త ఆవిష్కరణలతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రస్తుతం 13.44 శాతం వృద్ధి నమోదైంది. దీనిని 15 శాతం దిశగా తీసుకెళ్దాం." అని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

### ఇద్దరు మహిళా అధికారులకు సీఎం ప్రశంసలు

'డీఎస్సీ'2025లో ఎక్కడా తప్పు జరగలేదు. స్పోర్ట్స్ కోటాలో నిబంధనల ప్రకారమే ఉద్యోగాలిచ్చాం. కానీ కొందరు అదే పనిగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. దీనిపై ఇద్దరు మహిళా అధికారులు చక్కగా స్పందించి కౌంటర్ ఇచ్చారు... వారిని అభినందిస్తున్నా. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో కారణంగా నీటి భద్రత ఓ సవాలుగా మారింది. 54 శాతం లోటు వర్షపాతం ఈసారి రాష్ట్రంలో నమోదైంది. గతేడాది ఇదే సమయానికి రిజర్వాయర్లలో 85 శాతం నీటి నిల్వలు ఉంటే ఈసారి మాత్రం 57 శాతం మాత్రమే ఉన్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పోలవరం లాంటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన జల్ జీవన్ లాంటి మిషన్ను గత ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోలేదు. తాగు నీటి సరఫరా విషయంలో ఎలాంటి రాజీ లేదు. పీఎండీఎస్, ప్రకృతి సేద్యం ద్వారా ప్రతీ ఎకరానూ సాగులోకి తీసుకురావాలి. సంక్షోభంలోనే కలెక్టర్ల నాయకత్వం వెలుగు చూడాలి."అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఎల్‌నినో కాదు.. రేవంత్ తెచ్చిన కరవు

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే వస్తున్నాయని, 4,000 క్యూసెక్కుల వరకు ఎత్తే సామర్థ్యం ఉన్నా ప్రభుత్వం కేవలం 700 క్యూసెక్కులనే ఎత్తుతోందని ఆరోపించారు. బీమా ప్రాజెక్టులో మూడు మోటార్లకు ఒకటి, నెట్టంపాడులో నాలుగింటికి ఒకటి, కోయిల్‌సాగర్‌లో మూడింటికి ఒక మోటార్ మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టులకు నీళ్లు ఎత్తకుండా, బేసిన్‌తో సంబంధం లేని వెలిగొండ ద్వారా ఏపీకి నీళ్లు తరలిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

### 'గురుదక్షిణ' చెల్లిస్తున్నారా?

చంద్రబాబుకు గురుదక్షిణగా నీటిని తరలించుకునే అవకాశం కల్పిస్తున్నారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. వెలిగొండ, పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీకి నీళ్లు తరలిపోతున్నా తెలంగాణ ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడటం లేదని ఆరోపించారు. తెలంగాణ రైతులకు నీళ్ల నిల్లు.. ఏపీ రైతులకు నీళ్ల ఫుల్లు అన్న పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. శ్రీశైలం నుంచి అధికారిక లెక్కల ప్రకారమే ఏపీ 35 టీఎంసీల నీటిని తీసుకెళ్లిందని, తెలంగాణ ప్రభుత్వం మాత్రం కేవలం ఏడు టీఎంసీల నీటిని మాత్రమే ఎత్తుకుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రశ్నిస్తేనే సాగర్‌కు కొద్దికొద్దిగా నీళ్లు విడుదల చేస్తున్నారని, ప్రతిపక్షం నిలదీస్తే తప్ప ప్రభుత్వం స్పందించదా అని ప్రశ్నించారు.

### కృష్ణా జలాల వినియోగం అత్యల్పం

2024–25లో కృష్ణా జలాల్లో 28.49 శాతం, 2025–26లో 25.77 శాతం మాత్రమే వినియోగించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ మూడేళ్లలోనే కృష్ణా జలాల వినియోగం అత్యల్పంగా ఉందన్నారు. తాత్కాలికంగా లభించిన నీటి వాటాను కూడా పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఆరు లక్షల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు. పాలమూరు ప్యాకేజీ–3 పనులను నెలరోజులు కష్టపడితే పూర్తి చేసే అవకాశం ఉన్నా మూడేళ్లుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఐదు నుంచి ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టుగా ఆయనకు కీర్తి దక్కుతుందనే ఉద్దేశంతో పనులను పూర్తి చేయడం లేదని ఆరోపించారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా గత ప్రభుత్వాలు 30 ఏళ్లలో 13 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించగా, బీఆర్ఎస్ హయాంలో మూడు లక్షల ఏడు వేల ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను సుమారు రూ.4 వేల కోట్లతో పూర్తి చేసి ఆరున్నర లక్షల ఎకరాలకు నీరు అందించామని పేర్కొన్నారు.

### రైతులకు కావాల్సింది బూతులు కాదు.. నీళ్లు

రైతులకు బూతులు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు అవసరం లేదని, పంపులకు విద్యుత్, పొలాలకు సాగునీరు కావాలని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో రైతులు నీటి కోసం ఆందోళనలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి నియోజకవర్గంలో రైతులు అర్ధనగ్న ప్రదర్శనలు చేస్తున్నారని, పొంగులేటి నియోజకవర్గంలోనూ ధర్నాలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సబ్‌స్టేషన్ల ఎదుట రైతులు నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అసెంబ్లీలో ప్రజల తరఫున సమస్యలను ప్రస్తావిస్తే మార్షల్స్‌తో ప్రతిపక్ష సభ్యులను బయటకు పంపిస్తున్నారని ఆరోపించిన హరీశ్‌రావు.. "మమ్మల్ని కాదు.. మోటార్లను ఆన్ చేసి కృష్ణా నీటిని ఎత్తండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సూచించారు.

### విద్యుత్ ఉత్పత్తిలోనూ వైఫల్యం

నీళ్లు ఉండి నీళ్లు ఎత్తడం లేదని, ఉత్పత్తి సామర్థ్యం ఉండి విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్, భద్రాద్రి కొత్తగూడెం సోలార్ ప్రాజెక్టులతో పాటు పలు విద్యుత్ ప్రాజెక్టులను ప్రభుత్వం సక్రమంగా నడపలేకపోతోందని ఆరోపించారు. కేటీపీఎస్‌లోని 800 మెగావాట్ల ప్లాంట్‌ను, బీటీపీఎస్‌లోని 540 మెగావాట్ల 3, 4 యూనిట్లను మూసివేశారని అన్నారు. యాదాద్రిలో 4,000 మెగావాట్ల సామర్థ్యం ఉండగా 2,000 మెగావాట్లే ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. ఒకవైపు బొగ్గు సర్‌ప్లస్ ఉందని చెబుతూ.. మరోవైపు యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మూడేళ్లలో ఒక్క కొత్త ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ కూడా నిర్మించలేదని, రైతులకు విద్యుత్ ఇవ్వడానికి మాత్రం విద్యుత్ లేదని, ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి మాత్రం ప్రభుత్వం విద్యుత్ వినియోగిస్తోందని విమర్శించారు.

## నూతన శకంలోకి లైఫ్ సైన్సెస్

హైదారాబాద్, సెప్టెంబర్ 10(ఈమాట):

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఈ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌డీ డిజిటల్ హ్యూమన్ హెల్త్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ నారాయణ్ సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రితేష్ శ్రీవాస్తవ, తెలంగాణ ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈవో సర్వేశ్ సింగ్‌తో పాటు సంస్థ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగం పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా నూతన శకంలోకి అడుగుపెట్టిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో 2,000కు పైగా కంపెనీలతో సంపూర్ణమైన లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్ ఉందని, వ్యాక్సిన్ల తయారీలో హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ లీడర్‌గా ఎదిగిందని తెలిపారు. అంతేకాకుండా అమెరికా వెలుపల అత్యధిక యూఎసఎఫ్‌డీఏ ఆమోదం పొందిన సంస్థలు హైదరాబాద్‌లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం కేవలం ఔషధ తయారీకే పరిమితం కాకుండా అధునాతన ఆర్ అండ్ డీ), గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాల దిశగా దూసుకుపోతోందని చెప్పారు. గత రెండేళ్ల కాలంలో ఆమ్‌జెన్, ఎలీ లిల్లీ, బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్, సనోఫీ, అల్లైన్ టెక్నాలజీ, జోయెటిస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌లో తమ కేంద్రాలను ఏర్పాటు చేశాయని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30' ద్వారా డ్రగ్ డిస్కవరీ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్, క్లినికల్ రీసెర్చ్ మరియు అత్యాధునిక టెక్నాలజీల అనుసంధానానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. గత ఏడాది ఏర్పాటైన 75కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు తోడుగా, త్వరలోనే జీసీసీల సంఖ్యను 100కు చేరుస్తామని, దీనిద్వారా దాదాపు 4 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు.

## కొండల్ రెడ్డికి అక్రమ భూకేటాయింపులు

(మొదటి పేజీ తరువాయి)

బృందం క్షేత్రస్థాయికి చేరుకుంది. కొండల్ రెడ్డికి అనుకూలంగా ప్రభుత్వం ఈ భూములను కట్టబెట్టిందని ప్రధానంగా ఆరోపిస్తున్న బీఆరఎస్ నాయకులు, వివాదాస్పద భూములను స్వయంగా పరిశీలించేందుకు తుక్కుగూడ పరిసర ప్రాంతాలకు భారీ కాన్వాయ్‌తో చేరుకోవడంతో ఒక్కసారిగా అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ పరిశీలన పర్యటనలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు బీఆరఎస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. చేతుల్లో ప్లకార్డులు, భారీ బ్యానర్లు పట్టుకుని నేతలు ఆందోళన నిర్వహించారు. ప్రజాధనంతో ముడిపడి ఉన్న విలువైన ప్రభుత్వ భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సంఘటనా స్థలంలో నిరసన చేపట్టారు. ఈ భూముల అంశం అసెంబ్లీలోనూ తీవ్ర గందరగోళానికి దారితీసింది. సభలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంలో భాగంగా పోడియం వద్దకు దూసుకెళ్లిన బీఆరఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను ఖండిస్తూ పోడియం వద్ద పేపర్లు చింపి పైకి ఎగురవేయడంతో సభలో గందరగోళం తలెత్తింది. సభ్యుల ఆందోళన అదుపు తప్పడంతో స్పీకర్/చైర్మన్ జోక్యం చేసుకుని, సభా మర్యాదలను కాపాడేందుకు మార్షల్స్‌ను రంగంలోకి దించాలని ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీలో నిరసనల అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన కోసం కేటీఆర్, హరీశ్ రావు నేతృత్వంలోని ఎమ్మెల్యేలు తుక్కుగూడలోని టెస్సరాక్ట్ సైట్‌కు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భూకేటాయింపులపై పూర్తిస్థాయి వాస్తవాలను ప్రజల ముందుకు తెస్తామని, ఈ అంశంపై న్యాయపరమైన, ప్రజా పోరాటం కొనసాగిస్తామని బీఆరఎస్ నేతలు స్పష్టం చేశారు. నాయకుల రాకతో స్థానిక పరిసరాల్లో భారీగా మోహరించిన పోలీసులు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు. పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, ఆ సమయాన్నంతా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాకుండా తన సొంత సోదరులు, బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమే కేటాయిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేవలం రూ. లక్ష మూలధనంతో నడిచే కంపెనీకి ఐదెకరాల విలువైన భూమిని ఎలా కేటాయిస్తారని కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎవరైనా కేవలం లక్ష రూపాయలతో స్టార్టప్ పెడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వందల కోట్ల విలువైన భూములు ఇస్తుందా..? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇజ్రాయెల్ వ్యాపార భాగస్వామ్యాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేవంత్ రెడ్డి సోదరుడి కోసం 'ఇజ్రాయెల్ ఇన్నోవేషన' సంస్థతో ఒప్పందాలు కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ల పేరుతో భూములు కొల్లగొడుతోందని ఆరోపించారు. నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ప్రజలకు మొండిచేయి చూపించిన కాంగ్రెస్, సీఎం సొంత తమ్ముళ్లకు మాత్రం అద్భుతమైన ఉపాధి, వందల కోట్ల ఆస్తులు కట్టబెడుతోందని దుయ్యబట్టారు. ఈ భారీ భూ కుంభకోణంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే తక్షణమే ప్రవర్తన, పత్రాలపై ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి సమీపంలోనే రైతులు కరెంట్ కోసం రోడ్డెక్కడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమనిమాజీ మంత్రి, బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి సమీపంలోని శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు మెరుపు ధర్నాకు దిగడం, ట్రాక్టర్లతో రాస్తారోకో చేయడం ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతూ రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. పంటలు ఎండిపోతుంటే రైతులు రోడ్డెక్కారు.. కానీ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు 24 గంటల కరెంట్ హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు 6--8 గంటల విద్యుత్ కూడా సరఫరా చేయకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం, వారి గోడును పట్టించుకోకుండా చోద్యం చూడడం విడ్డూరమని తెలిపారు. ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కూతవేటు దూరంలోనే రైతులు కరెంట్ కోసం జాతీయ రహదారిపైకి రావాల్సి పరిస్థితిని వస్తే దాన్ని 'ప్రజా పాలన' అంటారా? అని నిలదీశారు. సొంత ఇలాకాలోని రైతుల సమస్యలే పరిష్కరించలేని సీఎం , తెలంగాణలోని లక్షలాది మంది రైతుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు? ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన 'మార్పు' . రైతుల ఆక్రందన రేవంత్ రెడ్డికి వినిపించడం లేదా ? ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మొద్దునిద్ర వీడి రైతుల పొలాలకు 24 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## రంగారెడ్డి



## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్ -10 ( వార్త వేదిక సూర్య ):

సమానత్వానికి, వీరోచిత పోరాటానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఆదేశాల మేరకు, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పేదల భూముల కోసం, భుక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి ,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలులకు నాల్గవ సంతానంగా జన్మించారని, 1940-44 మధ్య కాలంలో విశ్నూర్ దేశ్ముఖ్ , రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి తెలంగాణ రైతాంగ పోరాటం చేసి విజయం సాధించారని తెలిపారు.

?ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

### జాతీయ చేనేత అధ్యక్షులు - డాక్టర్ చిక్క దేవదాసు

### ఎస్సి, ఎస్టి బిసి మైనారిటి సంక్షేమ అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 10(వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ డివిజన్ ఏకశిలా చౌరస్తా లో గురువారం ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాతీయ చేనేత అధ్యక్షులు డాక్టర్ చిక్క దేవదాసు, ఎస్సి, ఎస్టి బిసి మైనారిటి సంక్షేమ అధ్యక్షులు మంద జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చిక్క దేవదాసు మాట్లాడుతూ..సామాన్య కుటుంబంలో జన్మించిన ఐలమ్మ అన్యాయాన్ని ఎదిరించేందుకు వెనుకడుగు వేయకుండా తన హక్కుల కోసం పోరాడారు. అప్పటి భూస్వామ్య, దొరల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారాని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అది ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరిగిన ప్రజా పోరాటానికి ప్రతీక అని కోరారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్, సచిన్, జింకల మల్లేష్, తుకారాం, చింతకింది మల్లేష్, శీలం సాయి యాదవ్, వైట్ల వెంకటాద్రి, సాయి చరణ్ గంగపుత్ర, తవుటం సతీష్, దిండిగల శ్రీకాంత్, చితురాల శ్రీనివాస్, ఎండి అక్బర్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

### శుభాకాంక్షలు తెలిపిన పట్వారీ శశిధర్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య)



శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ "జయ శంకర్ కాలనీ ఫేస్2" లోని "జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు, కాలనీవాసులు అందరూ కలిసి "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ని కాలనీలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ జయశంకర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కమిటీ సభ్యులంతా ఐకమత్యంగా ఉండాలని, ఎలాంటి అభిప్రాయ భేదాలకు లేకుండా కలిసి పనిచేయాలని, కాలనీలో ఎటువంటి సమస్యలు కలుగకుండా చూసుకోవాలని కోరారు. నూతన కమిటీకి తన సంపూర్ణ సహకారం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, "నూతన కమిటీ సభ్యులు, కాలనీ 'ప్రెసిడెంట్' కోమిరెడ్డి రాంరెడ్డి, 'జనరల్ సెక్రటరీ' కొండా రమేష్, 'వైస్ ప్రెసిడెంట్' ఆంబోతు దేవా నాయక్, మహమ్మద్ గఫూర్, 'క్యాషియర్' ఈశ్వర్, 'జనరల్ సెక్రటరీ' జక్కుల సురేష్, వి. శివశంకర్, కే.నరేష్, కాలనీవాసులు, మహిళలు, యువత, టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# కమన్‌పూర్‌లో ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బేకరీ సీజ్

### - ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా లైసెన్స్ పొందాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఫుడ్ సేఫ్టీ ఇంచార్జ్ అధికారి అంకిత్ రెడ్డి

పెద్దపల్లి, సెప్టెంబర్-10 (వార్త వేదిక సూర్య)

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లాలో ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాలు, ఇతర ఆహార వ్యాపార సంస్థల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఆహార భద్రతా నిబంధనలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, స్వీట్స్ షాపులు, క్యాటరింగ్ సంస్థలు, ఇతర ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ పొందాలని సూచించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ వివరాలను సంస్థలో వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. అనుమతి లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించడం చట్టవిరుద్ధమని, తనిఖీల సమయంలో ఇటువంటి ఉల్లంఘనలు గుర్తిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఆహార తయారీలో పరిశుభ్రత తప్పనిసరి

ఆహార పదార్థాలను తయారు చేసే ప్రాంతాలు, వంటగదులు, పాత్రలు, యంత్రాలు, పరికరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అంకిత్ రెడ్డి సూచించారు. ఆహార తయారీలో పనిచేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శుభ్రమైన దుస్తులు ధరించాలని తెలిపారు. ఆహార పదార్థాలపై ఈగలు, పురుగులు, దుమ్ము, ఇతర కాలుష్య కారకాలు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ముడి పదార్థాలు, తయారైన ఆహార పదార్థాలను విడివిడిగా నిల్వ చేయాలని, నాణ్యత లేని లేదా పాడైన ముడి పదార్థాలను ఆహార తయారీలో ఉపయోగించరాదని తెలిపారు. గడువు ముగిసిన పదార్థాలు, ఫంగస్ పట్టిన లేదా చెడిపోయిన ఆహారాన్ని విక్రయించకూడదని స్పష్టం చేశారు. ఆహార పదార్థాలను సరైన ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడంతో పాటు పరిశుభ్రమైన నీటిని మాత్రమే వినియోగించాలని సూచించారు.

ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి

వినియోగదారులకు విక్రయించే ఆహార పదార్థాలు తాజాగా, నాణ్యంగా ఉండేలా వ్యాపారులు బాధ్యత వహించాలని అంకిత్ రెడ్డి తెలిపారు. ప్యాక్ చేసిన ఆహార పదార్థాల విషయంలో తయారీ తేదీ, గడువు తేదీ, ఇతర తప్పనిసరి లేబులింగ్ వివరాలను నిబంధనల ప్రకారం ముద్రించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ఆహార తయారీ, నిల్వ, రవాణా, విక్రయాల ప్రతి దశలో నిర్దేశిత భద్రతా




ప్రమాణాలను పాటించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా వ్యాపారులు స్వయంగా నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. వినియోగదారుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్నందున ఆహార భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

కమన్‌పూర్‌లో నిబంధనలు పాటించని బేకరీ మూసివేత

కమన్‌పూర్ మండల కేంద్రంలో ఎలాంటి ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ పొందకుండా ఆహార వ్యాపారం నిర్వహిస్తున్న ఒక బేకరీపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకుని మూసివేశారు. బేకరీలో బ్రెడ్ తదితర ఆహార పదార్థాల తయారీ సమయంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం లేదని వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీ నిర్వహించారు.

తనిఖీ సందర్భంగా బేకరీలో ఆహార తయారీ, పరిశుభ్రతకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించడంతో పాటు విక్రయ కౌంటర్‌ను కూడా తనిఖీ చేయగా, ఫంగస్ పట్టిన బ్రెడ్ పదార్థం విక్రయానికి ఉంచినట్లు గుర్తించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించడం, ఆహార తయారీలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, ఫంగస్ పట్టిన ఆహార పదార్థం విక్రయానికి ఉంచడం వంటి అంశాలను గుర్తించి బేకరీని మూసివేసినట్లు వెల్లడించారు.

తరచూ తనిఖీలు.. నిబంధనల అమలుపై పర్యవేక్షణ

జిల్లాలో ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, స్వీట్స్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థల్లో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని అంకిత్ రెడ్డి తెలిపారు. తనిఖీల సందర్భంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం, తయారీ ప్రదేశాల పరిస్థితులు తదితర అంశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. వ్యాపారులు అధికారులు తనిఖీలకు వచ్చే వరకు వేచి చూడకుండా ప్రతిరోజూ ఆహార భద్రతా ప్రమాణాలను పాటించేలా తమ సంస్థల్లో అంతర్గతంగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ ప్రజలకు సురక్షితమైన ఆహారం అందించేందుకు వ్యాపారులు సహకరించాలని, ఉల్లంఘనలు గుర్తించిన సందర్భంలో చట్టప్రకారం చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి



### ఉత్సవ కమిటీల నిర్వాహకులతో సమావేశం

### సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. స్వామి

మంథని, సెప్టెంబర్ -10:(వార్త వేదిక సూర్య)

మంథని పోలీస్ స్టేషన్లో రెవెన్యూ , మున్సిపల్, విద్యుత్, పలు శాఖల అధికారులతో గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి స్వామి, సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ తో కలసి వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక మండప నిర్వహకులకు పలు సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు పోలీస్పోర్టల్ లో వివరాలు పొందుపరిచి అప్లికేషన్ను సంబంధిత పోలీస్ స్టేషన్లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతి తోనే కనెక్షన్ తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు మండపంలో బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లను మండపంలో అందుబాటులో ఉంచాలి. రాజకీయ నాయకులకు సంబంధించిన స్లొగన్స్ వాడకూడదు.గణేష్ మండపంలో 24 గంటలు ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించాలని ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు డిజె సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు వంశీ , కుర్ర లింగయ్య, మాజీ ఎంపీపీ కొండ శంకర్, నాయకులు బండారి ప్రసాద్, లైసటట్టి రాజు, జంబోజు సమ్మయ్య, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లతో శుద్ధీకరణ చేయడం దారుణం

### బీఆర్ఎస్ వైఖరిని ప్రశ్నించాలి

### మహేశ్వరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ళ లాజర్ ఫైర్

మహేశ్వరం, సెప్టెంబర్ 10 వార్త వేదిక సూర్య :



మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఫామ్ హౌస్ సమీపంలో దళితులు నడిచారని పేర్కొంటూ బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లతో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడం అత్యంత అవమానకరమైన, అమానవీయమైన చర్య అని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ళ లాజర్ తీవ్రంగా ఖండించారు.

గురువారం ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించినా, ఒక సామాజిక వర్గానికి చెందిన ప్రజలు నడిచిన ప్రదేశాన్ని 'శుద్ధి' చేయాల్సిన అవసరం ఉందనే భావన వ్యక్తం చేయడం కుల వివక్షను ప్రతిబింబిస్తోందన్నారు.ఇది కేవలం దళితులనే కాదు, భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించే చర్యగా భావిస్తున్నామని ఆయన అన్నారు."దళితులు ఈ దేశ పౌరులు. వారికి ఎక్కడ నడవాలి, ఎక్కడ నిలబడాలి అనే హక్కులను ఎవరూ ప్రశ్నించలేరు. 'దళితులు నడిచినందుకు శుద్ధీకరణ' వంటి కార్యక్రమాలు సామాజిక సమానత్వానికి పూర్తిగా విరుద్ధం" అని లాజర్ అన్నారు.ఇలాంటి చర్యలను ఖండించకుండా ప్రోత్సహించడం బీఆర్ఎస్ పార్టీ నైజాన్ని ప్రశ్నించేలా ఉందని, దళితుల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న వైఖరి ఏమిటి? కుల వివక్షకు వ్యతిరేకంగా పార్టీ స్పష్టమైన విధానం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆ పార్టీ నాయకత్వంపై ఉందని ఆయన డిమాండ్ చేశారు.

దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా సహించేది లేదని, రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులను కాపాడేందుకు దళిత సమాజం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడుతుందని స్పష్టం చేశారు. కుల వివక్షకు తావులేని సమాజం కోసం, సమానత్వం కోసం, దళితుల ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని లాజర్ పిలుపునిచ్చారు.



## వార్డు కార్యాలయంలో సొంత నిధులతో ఫ్యాన్లను ఏర్పాటు చేయించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపేట్ వార్డు కార్యాలయంలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఆర్ ఐ) ప్రక్రియను మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పరిశీలన కోసం వెళ్లిన తరుణంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారుల (బి ఎల్ ఓ) దుస్థితిని చూసి ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఫ్యాన్లు పనిచేయకపోవడం, ఉదయం నుండి సాయంత్రం వరకు విధులు నిర్వర్తించే బి ఎల్ ఓ లు కూర్చొని పని చేయడానికి సరిపడా కుర్చీలు, టేబుళ్లు, కనీసం త్రాగునీరు కూడా అందుబాటులో లేకపోవడాన్ని ఆయన స్వయంగా గుర్తించి చలించిపోయారు. అధికారులు పడుతున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించిన తూము శ్రావణ్ కుమార్ బి ఎల్ ఓ ల కొరకు కుర్చీలు, టేబుళ్లను తక్షణమే ఏర్పాటు చేయించారు. మంచి నీటి సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేయించారు. అంతేకాకుండా, వెంటనే తన సొంత ఖర్చుతో కొత్త ఫ్యాన్లు కొనుగోలు చేసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, ఒగ్గ లింగం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వ్యాకలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

### స్పీకర్ ను దూషించిన ఎమ్మెల్సీలను బర్తరఫ్ చేయాలి, గాదె కుమార్

### టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి డిమాండ్

మహేశ్వరం సెప్టెంబర్ 10 వార్త వేదిక సూర్య




అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసభ్య పదజాలంతో దూషించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ రెడ్డి,లను ఎమ్మెల్సీ స్థానాల నుంచి బర్తరఫ్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కందుకూరు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ కార్మిక శాఖ అధ్యక్షులు గాదె కుమార్,ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాణా ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అలజడులు సృష్టిస్తూ దళితులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కుల అహంకారంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

"క్రీస్తు పూర్వం 19వ శతాబ్దంలో దళితుల పట్ల ఆనాడు మూతికి ముంత, ముడ్డికి చీపురు అన్నట్టు ఉండేది. అదే విధానాన్ని 21వ శతాబ్దంలో కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆచరిస్తున్నట్లు అనిపిస్తోంది. ప్రస్తుత కాలంలో దళిత కులంలో కూడా ఎంతోమంది మేధావులు, రాజకీయంగా స్థిరపడిన వారు ఉన్నారు. కులమత బేధాలు లేకుండా ఉన్నప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుంది" అని అన్నారు.

బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా దళితులపై దాడులు మానుకోవాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు సబితా యుగంధర్ రెడ్డి, సుమలతా కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్, వరికుప్పల బాబు, అందుగుల సత్యనారాయణ, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్, డైరెక్టర్లు యుగేందర్ గౌడ్, అంకగళ్ల పుష్ప, దర్శన్, చిర్ర సాయిలు, ఎగ్గిడి జగదీష్, మహిళా అధ్యక్షురాలు అందుగుల ప్రభావతి, బుక్క పాండురంగారెడ్డి, ఎగ్గిడి కృష్ణ, పేరుమల్ల శేఖర్, పాశం శ్రీనివాస్, చౌలపల్లి కృష్ణ, మద్యల శ్రీశైలం, మంద మహేష్, నరసింహ, బండ వేణుగోపాల్, గాండ్ల నవీన్, రాజశేఖర్ రెడ్డి, పాముల కృష్ణ, మంద సాయిలు, బండ రాజు, జంగయ్య, ఉదయ్ కిరణ్, అంజయ్య తదితరులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :



బిజినపల్లి మండల కేంద్రంలోని నందివడ్డెమన్ గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు వేముల సత్యశీలసాగర్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేముల సత్యశీలసాగర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని పేదలు, రైతులు, కూలీల హక్కుల కోసం పోరాడిన ధైర్యశాలి అని పేర్కొన్నారు. పేదరికం, సామాజిక వివక్షను ఎదుర్కొంటూనే బహుజన రైతులు, కూలీల హక్కుల కోసం భూస్వాములు, దొరలు, నిజాం పాలనకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె త్యాగాలు, పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుగుణమ్మ, ఉప సర్పంచ్ నాగరాజ్, సభ అధ్యక్షులు రిమ్మద్దుల రమేష్, శ్రీరాములు, శివశంకర్, చిన్న రాములు, బంగారయ్య, అరుణ్, కర్ణాకర్, మహిళలు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 114
శుక్రవారం
11 సెప్టెంబర్ 2026

## శేరిలింగంపల్లి ఐసీడీఎస్ పరిధిలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు సర్టిఫికేట్ల పరిశీలన

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.?గత ఆగస్టు 30న వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ బుధవారం సాయంత్రం 5 గంటలతో పూర్తయింది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11, 15, 16 తేదీల్లో సర్టిఫికేట్ల తనిఖీ చేపట్టనున్నారు. అభ్యర్థులు తమ అన్ని అసలు (ఒరిజినల్) ధ్రువపత్రాలతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు పేర్కొన్నారు. ?పరిశీలన వేదిక: ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం,పీ.వి. నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ సమీపంలో, డీసీపీ కార్యాలయం ఎదురుగా. ?ఇతర వివరాల కోసం 8790271817, 9703630066 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు.

## ప్రజా పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ

### సికింద్రాబాద్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే - మేకల సారంగపాణి

### ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సంక్షేమ అధ్యక్షులు - మంద జగన్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 10(వార్త వేదిక సూర్య)**



"అన్యాయాన్ని సహించకూడదు.. హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి" అనే స్ఫూర్తిని సాకలి ఐలమ్మ జీవితం మనకు అందించిందని సికింద్రాబాద్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సంక్షేమ అధ్యక్షులు మంద జగన్ అన్నారు. గురువారం ఏకశిలా చౌరస్తాలో ఏర్పాటు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అది ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరిగిన ప్రజా పోరాటానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆమె త్యాగాలు, ధైర్యసాహసాలు భవిష్యత్ తరాలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్, సచిన్, జింకల మల్లేష్, తుకారాం, చింతకింది మల్లేష్, శీలం సాయి యాదవ్, వైట్ల వెంకటాద్రి, సాయి చరణ్ గంగపుత్ర, తవుటం సతీష్, దిండిగల శ్రీకాంత్, చితురాల శ్రీనివాస్, ఎండి అక్బర్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కోసం ప్రభుత్వంపై పోరాటం చేయాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరా నాయక్

**మహేశ్వరం, సెప్టెంబర్ 10, వార్త వేదిక సూర్య**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాటం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం నాడు కేటీఆర్ తుక్కుగూడ ఫ్యాబ్ సిటీకి వచ్చిన సందర్భంగా మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరా నాయక్ కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం ప్రజల తరఫున టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రజలకు తెలియజేస్తూ రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పార్టీ నాయకులు అండగా ఉంటూ ఆ సమస్య పరిష్కారం కోసం పోరాటం చేయాలని కేటీఆర్ బిఆర్ఎస్ నాయకుడు వీరా నాయక్ ని కోరారు.

## డా.సలిగంటి కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్

**రామగిరి, సెప్టెంబర్ -10 ( వార్త వేదిక సూర్య )**
మంచరామికి చెందిన, ప్రస్తుతం జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని,పెద్దపల్లి జిల్లా ఇ ఇ ఇ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్)గా పనిచేస్తున్న డా.సలిగంటి కుమార్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో పీహెచ్.డీ పట్టా అందుకున్నారు.సెప్టెంబర్ 8, 2026న టాగూర్ ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ఆహ్వానించగా,తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథి డా.కృష్ణ ఎం.ఎల్ల (భారత్ బయోటెక్) స్నాతకోత్సవ ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా డా.కుమార్ సలిగంటి తన పరిశోధనకు మార్గనిర్దేశం చేసిన ప్రొ.పి.వెంకట ప్రసాద్,ప్రొ.ఇ.విద్యాసాగర్ కు,అలాగే ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్ కు,వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ కు, సహోద్యోగులు,కుటుంబ సభ్యులు, విద్యార్థులు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ భూ దోపిడీపై బిఆర్ఎస్ సమరశంఖం






### సీఎం రేవంత్, ఆయన సోదరుడిపై తీవ్ర ఆరోపణలు

### -రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 7 కోట్లకే కట్టబెడుతున్నారు: కేటీఆర్, హరీష్ రావు

### -మహేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ అగ్రనేతల ధ్వజం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడుతూ భారీ భూ కుంభకోణానికి పాల్పడుతోందని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం మహేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి కలిసి రూ. 200 కోట్ల విలువైన విలువైన ప్రభుత్వ భూమిని కేవలం రూ. 7 కోట్లకే ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ప్రజా ధనాన్ని, అమూల్యమైన భూములను నామమాత్రపు ధరలకు కట్టబెట్టడం వెనుక ఉన్న అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో అక్రమాలు, అవినీతి పరాకాష్టకు చేరాయని దుయ్యబట్టారు. ఈ భూ కేటాయింపులపై తక్షణమే ఉన్నతస్థాయి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఈ అక్రమాలపై ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాటేదాన్ మరియు మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్లతో పాటు దీ-ూ పార్టీ సీనియర్ నాయకులు రాము యాదవ్, మైసీ రెడ్డి, రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, రామస్వామి, కొంపల్లి జగదీష్, వెంకటరమణ, సునీల్, అనిల్, దుర్గా ప్రసాద్, అశోక్ కుమార్, సురేష్, కృష్ణ ముదిరాజ్, క్రాంతి మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ నోటీస్‌లకు స్పందించకుంటే... ఓటు గల్లంతు



### ఆధారాలతో హాజరు కావాలి : తహసీల్దార్ పర్నంది సుమన్

**రామగిరి, సెప్టెంబర్ -10 (వార్త వేదిక సూర్య )**
కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఆర్ఆర్) ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్పందించాలని రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ సూచించారు.నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలతో హియరింగ్‌కు హాజరు కావాలని కోరారు.

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు తహసీల్దార్ పర్నంది సుమన్ హాజరై ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా,అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించే ఉద్దేశంతో నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.ఇంటి పేరు,ఓటరు పేరు,వయస్సు తదితర వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలను సమర్పించి వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.అలాగే 2002 నాటి ఓటరు జాబితాలో తమ కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్ చేసుకోవాలని తెలిపారు.నోటీసులకు స్పందించకుండా, నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత ఆధారాలు,అవసరమైన సర్టిఫికెట్లు, ఫారంతో హాజరుకావాలని అధికారులు తెలిపారు.ఏవైనా సందేహాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.గ్రామసభలో ఓటర్లు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఓటరు వివరాల సవరణ,అవసరమైన ధ్రువపత్రాలు,హియరింగ్ ప్రక్రియ తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్,జీపీఓ పెర్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్‌కుమార్,వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్,కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్,బత్తిని ప్రశాంత్, కలవెన రవి,నాయకులు సందేవేన కుమార్, ఇజ్జగిరి సంపత్,కొవ్వూరి సురేష్, అమరగొండ శ్రీనివాస్,బోగే సతీష్,బెజ్జాల రాజయ్య,ముడుసు హరీష్,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆందోళనకు తెర..




### ఏడాది బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల ఒడికి చేర్చిన అత్తాపూర్ పోలీసులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :**
ఒక చిన్నారి కనిపించకపోతే ఆ తల్లిదండ్రుల గుండెల్లో ఎంతటి ఆందోళన ఉంటుందో మాటల్లో చెప్పలేం. అలాంటి సమయంలో పోలీసులు చూపించిన వేగం, బాధ్యత, మానవతా దృక్పథం ఒక కుటుంబానికి మళ్లీ ఆనందాన్ని అందించింది. అత్తాపూర్, రాజేంద్ర నగర్‌లోని 4-3-130/5/1 ఇంటి వద్ద ఆడుకుంటున్న ఏడాది బాలుడు అకస్మాత్తుగా కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు మహ్మద్ ఖుర్మొద్దీన్, సఫూరా బేగం ఆందోళనతో అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న వెంటనే అత్తాపూర్ ఎస్ఐ ఆదేశాలతో పెట్రోల్ మొబైల్ సిబ్బంది రంగంలోకి దిగారు. బీసీ-1 కృష్ణ, హెచ్‌జీ-1548, టీజీఎస్‌పీ పోలీస్ కానిస్టేబుల్-2464 ఎస్.శేఖర్‌లు ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్కులు, రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. తమ బాధ్యతను కేవలం విధిగా కాకుండా మానవతా బాధ్యతగా భావించిన పోలీసులు వేగంగా స్పందించడంతో బాలుడు కొద్దిసేపటికే సమీప ప్రాంతంలో సురక్షితంగా కనిపించాడు. బాలుడిని వెంటనే పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బిడ్డను చూసిన తల్లిదండ్రుల కళ్లలో ఆనందభాష్పాలు కనిపించాయి. తమ కుమారుడిని క్షేమంగా తిరిగి అప్పగించిన పోలీసులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల భద్రతే మా బాధ్యత" అనే నమ్మకాన్ని నిలబెట్టిన అత్తాపూర్ పోలీసుల స్పందనకు స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు కనిపించకుండా పోయిన వెంటనే సమయం వృథా చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ప్రజల భద్రతే తొలి ప్రాధాన్యం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 10(వార్త వేదిక సూర్య)**
మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ప్రజల భద్రతే తొలి ప్రాధాన్యమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. గురువారం తార్నాక డివిజన్ నాగార్జున నగర్, గోకుల్ నగర్ పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించారు. కాలనీలో వాహనాలు అధిక వేగంతో రాకపోకలు సాగించడం వల్ల స్థానికులు, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుతో వాహనదారులు వేగాన్ని తగ్గించి ప్రయాణించే అవకాశం ఉండటంతో కాలనీ వాసులకు మరింత భద్రత కలుగుతుం దని ఆమె తెలిపారు. తమ సమస్యను గుర్తించి పరిష్కారం చూపినందుకు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైశాలి గార్డెన్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, గోకుల్ నగర్ రామన్ వెంకటేశ్వరన్ తదితరులు పాల్గొన్నారు.





# నల్లగొండ



## చాకలి ఐలమ్మ ఒక వ్యక్తి పేరు కాదు---ఒక పోరాట స్ఫూర్తి

### రజక సంఘం జిల్లా సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య

**రామగిరి, సెప్టెంబర్ -10 ( వార్త వేదిక సూర్య )**
రామగిరి మండల రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి ఘన నివాళులర్పించిన సందర్భంగా పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పోరాట చరిత్రలో వీరనారి చాకలి ఐలమ్మ ది ఒక స్ఫూర్తిదాయకమైన స్థానం.చిట్యాల ఐలమ్మగా జన్మించిన ఆమె,అప్పటి సామాజిక,ఆర్థిక అసమానతలను, భూస్వాముల దోపిడీని,వెట్టి చాకిరీ వంటి దురాచారాలను ధైర్యంగా ఎదిరించారు. ఆమె వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26 న ఓరుగంటి మల్లమ్మ - సాయిలు దంపతులకు నాల్గవ సంతానంగా జన్మించి, పాలకుర్తిలో జీవించారు.తన కుటుంబ జీవనాధారం కోసం వ్యవసాయం చేపట్టి భూమిని సాగు చేస్తున్న సమయంలో, విస్నూరు దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి ఆధిపత్యానికి ఆమె ఎదురొడ్డి నిలిచారు. తన భూమి,తన పంటపై తనకే హక్కు ఉందని స్పష్టంగా ప్రకటించి,దోపిడీకి లొంగకుండా పోరాడారు.ఈ ధైర్యమైన పోరాటం తెలంగాణలోని రైతులు,పేదలు, అణగారిన వర్గాల్లో పోరాట స్ఫూర్తిని నింపింది.ఐలమ్మ ఆంధ్ర మహాసభతో పాటు కమ్యూనిస్టు ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొని,నిజాం పాలనకు మరియు భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు.ఆమె పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాకుండా సామాజిక న్యాయం,ఆత్మగౌరవం,సమానత్వం కోసం జరిగిన పోరాటానికి ప్రతీకగా నిలిచింది.

1985 సెప్టెంబర్ 10న ఆమె మరణించారు. నేడు కూడా ఆమె ధైర్యం,ఆత్మగౌరవం, ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం తెలంగాణ సమాజానికి స్ఫూర్తినిస్తోంది.

చాకలి ఐలమ్మ జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది --- అన్యాయం ఎదురైనప్పుడు భయపడకుండా,హక్కుల కోసం ఐక్యంగా నిలబడాలి; సమాజంలో సమానత్వం,ఆత్మగౌరవం,సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి.వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా వారి త్యాగాలకు,పోరాట స్ఫూర్తికి ఘన నివాళులు అర్పిద్దాం.ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మదసి శ్రీనివాస్,రజక సంఘం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్ మండల అధ్యక్షుడు ధర్మల రాజయ్య,సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు పొన్నం సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, వార్డు సభ్యులు పొన్నం మణి,చెలికట్ల మల్లేష్, కోదూరుపాక భీమయ్య, ఉల్లగుల రాజయ్య, కొల్లూరి రాములు, బండి అంకుల్, ఎదుల్ల సదయ్య, సిహెచ్.ఐలయ్య, జంగపల్లి ఒగయ్య, మాదాసి రాజయ్య, ధర్మముల భూమయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇసంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా మధుయాష్కి

**కల్వకుర్తి , సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :**



ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్మన్‌గా నియ మితులైన మధుయాష్కి గౌడ్‌కు రాష్ట్ర పంచాయ తీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి మధుయాష్కి అందించిన సేవలు, వృత్తి నిపుణులను పార్టీకి మరింత చేరువ చేయడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. నూతన బాధ్యతల్లో మధుయాష్కి మరింత సమర్థవంతంగా పనిచేస్తారని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మరింత బలోపేతమై, దేశవ్యాప్తంగా వృత్తి నిపుణులను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సాయికుమార్

**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి ( సెప్టెంబర్ 10)**
మండల కేంద్రమైన హత్నూర గ్రామానికి చెందిన వల్లి గారి సాయికుమార్ ను ఎన్ఎస్ యు ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి ఉత్తర్వులు ఇచ్చారు. గత కొంతకాలంగా ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో గ్రేసీలకంగా పాల్గొంటూ విద్యార్థుల సమస్యలపై పోరాడిన సాయికుమార్కు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడంతో స్థానిక నాయకులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి కి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డికి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.





# నాగర్‌కర్నూల్

## నల్లగొండ లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టి.ఏ.పి.ఆర్.పి.ఏ ) నల్లగొండ జిల్లా శాఖ సౌజన్యంతో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూ.టి.ఎఫ్ భవన్ ( బస్ స్టాండ్ దగ్గర ) లో మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం, హైదరాబాద్. వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ తెలిపారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులపై, సి.జి.హెచ్.ఎస్ కార్డుపై ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేయబడును. ఆపరేషన్ కు ఎంపిక చేయబడిన వారిని నల్లగొండ నుండి హైదరాబాద్ కు ఆసుపత్రి యాజమాన్యశీ వారే వారి వాహనంలో ఉచితంగా తీసుకొని పోయి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారు. కావున విశ్రాంత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరు హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ నేతపై దాడి చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలి

### పోలిస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టిన బీజేపీ నాయకులు

గట్టుప్పల. సెప్టెంబర్10.వార్తవేదిక సూర్య:



గట్టుప్పల మండలం లోని అంతంపేట గ్రామంలో బీజేపీ నాయకులపై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం పోలిస్ స్టేషన్ వద్ద బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. మండలం లోని అంతపేట గ్రామంలో వారం రోజుల క్రితం బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు విరమల్ల రాజు పై కాంగ్రెస్ వ్యక్తులు దాడి చేయడంతో బీజేపీ నాయకులు నిరసన చేపట్టారు. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వ్యక్తులపై ఫిర్యాదు చేసినప్పటికి నేటి వరకు చర్యలు లేకపోవడంతో నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసు వైఖరిని ఖండిస్తూ పోలీసు స్టేషన్ వద్ద నియోజకవర్గ స్థాయి బీజేపీ నాయకులు. పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తోన్నా పోలీసులను సస్పెండ్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. అధికార మదంతో దాడి చేసిన కాంగ్రెస్ వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దుడేలా బిక్షం గౌడ్, నారాయణపురం మండల అధ్యక్షుడు సుర్వీ రాజు , పీన్నింటి నరేందర్ రెడ్డి,జక్కలి రాజు చిలువేరు దుర్గయ్య,విరమల్ల రాజు,బుతారాజు శ్రీహరి, అన్నేపర్తి యాదగిరి, బిజెపి జిల్లా మండలం స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్వీ నేతల అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం :

గట్టుప్పల. సెప్టెంబర్ 10.వార్త వేదిక సూర్య:



బిఆర్ఎస్వి నేతల అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం అని బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు ఖమ్మం రాజశేఖర్ అన్నారు. ప్రజాపాలన అంటూ చెప్పుకుంటూ ప్రశ్నించే గొంతులను నొక్కేస్తుందన్నారు. పీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ బీఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లో తలపెట్టిన సీఎం ఇంటిముట్టడి కార్యక్రమం కి వెళ్తున్న వాళ్ళను అరెస్ట్ చేయడం సబబు కాదు అన్నారు. ప్రభుత్వం కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, పీజు రియాంబర్స్ మెంట్ లను వెంటనే విడుదల చేయాలనీ ప్రభుత్వం ని డిమాండ్ చేసారు. లేని పక్షంలో దీ=ాం ఆధ్వర్యంలో ఆందోళన లు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అరెస్ట్ అయిన వారిలో తీగుల్ల దినేష్ ఉన్నారు.

## సర్వే పనులను పరిశీలించిన తహసీల్దార్

### - మల్లాపురాజుపల్లిలో రైతులతో సమస్యలపై చర్చ

నాంపల్లి సెప్టెంబర్10(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని మల్లాపురాజుపల్లి గ్రామంలో రీ-సర్వే పనులను తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి రీ-సర్వే ప్రక్రియ, భూ సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.

గ్రామంలోని సర్వే నంబర్ 45లో ఎల్‌పి హౌస్ సైట్‌కు సంబంధించిన 2 ఎకరాల భూ వివాదంపై రైతులతో తహసీల్దార్ చర్చించారు. సమస్యను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. రీ-సర్వే సమయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

# ప్రతి రోగికి సురక్షితమైన, పారదర్శకమైన, చికిత్స అందించడం మా లక్ష్యం

### యూరాలజీ అండ్ ఆండ్రాలజీ స్పెషలిస్ట్ మధుసూదన్ రెడ్డి

### “యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో ఆధునిక వైద్య సదుపాయాలు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్తా వేదిక సూర్య )

“యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలో యూరాలజీ, ఆండ్రాలజీ, రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ విభాగాల ద్వారా ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన నిపుణుల సేవలు, రోగి కేంద్రిత చికిత్సను అందిస్తున్నామని యూరాలజీ అండ్ ఆండ్రాలజీ స్పెషలిస్ట్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఫ్యామిలీ రెస్టారెంట్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కిడ్నీ, యూరినరీ స్టోన్స్, ప్రోస్టేట్ సమస్యలు, మూత్ర మార్గ ఇన్ఫెక్షన్లు, మూత్రం ఆగిపోవడం వంటి సాధారణ సమస్యల నుంచి క్లిష్టమైన యూరాలజీ పరిస్థితుల వరకు ప్రతి రోగికి అవసరమైన పరీక్షలు, సరైన వైద్య సలహా, వ్యక్తిగతీకరించిన చికిత్సను అందిస్తున్నాము. అత్యాధునిక లేజర్, ఎండోయూరాలజీ విధానాలతో స్టోన్ చికిత్సలు, అలాగే ప్రోస్టేట్ సమస్యలకు మినిమల్లీ ఇన్వేసివ్, ఎండోస్కోపిక్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా అవసరమైన సందర్భాల్లో తక్కువ కోతలు, తక్కువ నొప్పి, వేగవంతమైన కోలుకునే అవకాశాలను కల్పించడమే మా లక్ష్యం. యూరో-ఆంకాలజీ విభాగంలో కిడ్నీ, మూత్రాశయం, ప్రోస్టేట్, ఇతర యూరినరీ క్యాన్సర్లకు ఆధునిక



శస్త్రచికిత్సా విధానాలు అందిస్తున్నాము. ముఖ్యంగా రోబోటిక్ యూరో-ఆంకాలజీ సర్జరీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాము. ప్రస్తుతం నెలకు సుమారు 10 రోబోటిక్ యూరో-ఆంకాలజీ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నాము. ప్రతి కేసులో రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి దశ, వ్యక్తిగత అవసరాలను పరిగణనలోకి తీసుకుని చికిత్సా ప్రణాళిక రూపొందిస్తాము. ఆండ్రాలజీ విభాగంలో పురుషుల వంధ్యత్వం, అంగస్తంభన సమస్యలు, పురుషుల లైంగిక ఆరోగ్య సమస్యలు, ఇతర పురుషుల ఆరోగ్య సమస్యలకు గోప్యత, గౌరవం, సున్నితమైన వైద్య విధానంతో సమగ్ర చికిత్స అందిస్తున్నాము. రీనల్ ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో డోనర్ మూల్యాంకనం, లాపరోస్కోపిక్ డోనర్ నెఫ్రెక్టమి, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ వంటి సేవలను సమగ్రంగా అందిస్తున్నాము. ప్రస్తుతం నెలకు సుమారు 5 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్లు, అత్యుత్తమ వైద్య ఫలితాలను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్నాము. ట్రాన్స్‌ప్లాంట్‌కు ముందు మూల్యాంకనం నుంచి శస్త్రచికిత్స అనంతర పర్యవేక్షణ వరకు రోగి, కుటుంబ సభ్యులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తాము.

అత్యాధునిక టెక్నాలజీ, అనుభవజ్ఞులైన మల్టీడిసిప్లినరీ టీమ్, సమగ్ర వైద్య సదుపాయాలు, రోగి కేంద్రిత విధానంతో, ప్రతి రోగికి సురక్షితమైన, పారదర్శకమైన, వ్యక్తిగతీకరించిన చికిత్స అందించడం మా లక్ష్యం.

యూరాలజీ, ఆండ్రాలజీ లేదా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్‌కు సంబంధించిన ఏదైనా సమస్యను నిర్లక్ష్యం చేయకుండా, సరైన సమయంలో నిపుణుల సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. ముందస్తు నిర్ధారణ మరియు సరైన చికిత్స అనేక సమస్యలను సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుంది. మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు యూరాలజీ, ఆండ్రాలజీ లేదా కిడ్నీ సంబంధిత సమస్యలు ఉంటే, యశోద హాస్పిటల్స్ సోమాజిగూడలోని నిపుణుల బృందాన్ని సంప్రదించి అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోండి. సరైన నిర్ధారణ, మీకు అనుకూలమైన చికిత్సా ప్రణాళిక కోసం ఈరోజే నిపుణుల సంప్రదింపును పొందండని” అన్నారు. ఈ సమావేశంలో హాస్పిటల్ మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో.. మరో భూ పోరాటం !

### నాడు దొరల దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచిన వీరనారి.. నేడు నయా భూస్వామ్యంపై పోరాటానికి ఆదర్శం

### చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్తా వేదిక సూర్య )

భూమి కోసం, ఆత్మగౌరవం కోసం దొరలు, భూస్వాముల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో నేటి భూ దోపిడీకి వ్యతిరేకంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. నాడు ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు. ఆమె త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దొరల దౌర్జన్యాలకు ఎదురొడ్డి..

చిట్యాల ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని సీపీఐ (ఎం) దొడ్డి కొమురయ్య భవన్‌లో ఐలమ్మ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. విస్నూరు దేశ్‌ముఖ్ దౌర్జన్యాలకు, భూస్వామ్య పెత్తందారీతనానికి ఐలమ్మ వెరవలేదన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి కష్టపడి సాగు చేసిన భూమిలో పండిన పంటను దొరలు బలవంతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పుడు ఆమె ఎదిరించి నిలిచారని గుర్తుచేశారు. ఎర్రజెండా అండతో పోరాటం ఐలమ్మ కుటుంబ సభ్యులపై దాడులు జరిగినా, అనేక ఇబ్బందులకు గురిచేసినా ఆమె వెనక్కి తగ్గలేదన్నారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి తదితర నాయకులను కలిసి వారి సహకారంతో భూమి, పంట కోసం పోరాటాన్ని కొనసాగించారని చెప్పారు. ఎర్రజెండా నాయకత్వం అండగా నిలవడంతో దొరల పెత్తనానికి వ్యతిరేకంగా ఐలమ్మ మరింత ధైర్యంగా పోరాడారని తెలిపారు.

ఐలమ్మ పోరాటం.. తెలంగాణ ఉద్యమానికి బీజం

ఐలమ్మ పోరాటం అనంతరం తెలంగాణ రైతాంగ పోరాటం విస్తరించిందని జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆ క్రమంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడిగా నిలిచారని, అనంతరం ఉద్యమం



సాయుధ పోరాటంగా మారిన చరిత్రను గుర్తుచేశారు. దొరలు, భూస్వాములు గడీలు వదిలి పారిపోయే పరిస్థితి రావడంతో పాటు లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ అయ్యేలా పోరాటం సాగిందన్నారు. చివరకు నిజాం పాలనపైనా ఆ పోరాట ప్రభావం పడిందని తెలిపారు.పంచిన భూములపై మళ్లీ కన్ను నాడు రైతాంగ పోరాటాల ద్వారా పేదలకు దక్కిన భూములపై నేడు నయా పెట్టుబడిదారులు, నయా భూస్వాములు కన్నేశారని జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. కంపెనీలు, ఇతర పేర్లతో పేదల భూములను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పాలకుల విధానాల కారణంగా మరోసారి భూమి కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని భూ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన నాయకులు కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, వి.వెంకటేశ్వర్లు, కందాల ప్రమీల, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, మల్లం మహేష్, కొండేటి శ్రీను, చౌగాని సీతారాములు, పెంజర్ల సైదులు, శంకరయ్య, పరశురాములు, వరలక్ష్మి, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, శ్రీనివాస్, వెంకన్న, ఆనంద్, రాజు, సరోజ, వెంకటరమణారెడ్డి, ఎన్.వెంకటయ్య, బిక్షం, శ్రీకర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ మేనేజర్ పి.మట్టయ్య, డెస్క్ ఇన్‌చార్జి వర్ణమ్మ, ఎండీ సాదత్ అలీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సభలో ‘జోహార్ కామ్రేడ్ ఐలమ్మ’, ‘అమర్ రహే కామ్రేడ్ ఐలమ్మ’, ‘వృథా కావు మీ త్యాగాలు’ అంటూ నినాదాలు చేశారు.



## తుంగపాడులో సీసీ కెమెరాలను ప్రారంభించిన నాంపల్లి ఎస్సై లింగారెడ్డి

నాంపల్లి సెప్టెంబర్ 10(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం తుంగపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం నాంపల్లి ఎస్సై లింగారెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.

?ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి గారు మాట్లాడుతూ... గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా వ్యవహరిస్తాయని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించవచ్చని, ప్రతి ఒక్కరూ గ్రామ భద్రతకు, అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.

?ఈ కార్యక్రమంలో తుంగపాడు గ్రామ సర్పంచ్ కడారి శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ మేకల దేవేందర్, వార్డ్ మెంబర్లు నేతల నరసింహ, మేడమోని ధనమ్మ నాగరాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు పులకరం వెంకటయ్య, పచ్చిపాల ఆంజనేయులు, నాయకులు నేతల సత్యనారాయణ, లింగయ్య, నరసింహ, నరేష్, కసిరెడ్డి సుధాకర్, మహేష్, పులకరం అబ్బులు, పచ్చిపాల నరేష్, అంజి, అఖిల్, బట్టు గిరి, రవి, బిక్షం, పులకర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లపై లాఠీచార్జిని నిరసిస్తూ నాంపల్లిలో నల్లజెండాలతో ఆందోళన

నాంపల్లి సెప్టెంబర్ 10(వార్త వేదిక సూర్య)



నలగొండ జిల్లా నాంపల్లి మండలంలో హైదరాబాద్‌లో చేపట్టిన ‘చలో అసెంబ్లీ’ ఆందోళన సందర్భంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లపై ప్రభుత్వం పోలీసులతో అప్రజాస్వామికంగా లాఠీచార్జి చేయించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ గురువారం నాంపల్లి మండల కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చేరిన ఆశ వర్కర్లు నల్లజెండాలు చేతబూని, ప్రభుత్వ నిర్బంధ వైఖరికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ... రాత్రింబవళ్లు ప్రజారోగ్యం కోసం కష్టపడుతున్న ఆశ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పిలుపునిస్తే, వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి పోలీసుల చేత దాడులు చేయించడం దారుణమన్నారు.

ప్రధాన డిమాండ్లు:

చలో అసెంబ్లీ సందర్భంగా ఆశ వర్కర్లపై లాఠీచార్జికి బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

ఆశ వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి.

ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి.

పనిభారాన్ని తగ్గించి, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాంపల్లి మండల కమిటీ నాయకులు, పెద్ద సంఖ్యలో ఆశ వర్కర్లు, సీఐటీయూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం

సెప్టెంబర్ 10వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

వనపర్తి జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు ఆ సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ స్త్రీలందరూ వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, తిలక్ ఉన్నారు





## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకోవాలి : డిఎస్పి బుర్రి శ్రీనివాస్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ గురువారం సాయంత్రం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు, యువజన సంఘాలు వివిధ శాఖల అధికారుల తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండపాల నిర్వహణ ఏర్పాట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై డిఎస్పి వివరించారు. వినాయక చవితి మంటపాల ఏర్పాటు చేసే కమిటీలు యువకుల సలహాలు సూచనలను ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు. మండపాల నిర్వహణ నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకుంటూ పోలీసు శాఖకు ఇతర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, చైర్మన్ సునీంద్ర, ఎస్సై వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథ సత్యనారాయణ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ జయంతి కార్యక్రమాన్ని తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. రాఘవేందర్ మాట్లాడుతూ విశ్వనాథ సత్యనారాయణ రచించిన శ్రీమద్రామాయణ కల్పవృక్షం కావ్యానికి 1971లో దేశంలోని అత్యున్నత సాహిత్య పురస్కారమైన జ్ఞానపీఠ అవార్డు లభించిందన్నారు. జ్ఞానపీఠ అవార్డు అందుకున్న తొలి తెలుగు కవి విశ్వనాథ సత్యనారాయణ అని తెలిపారు. పద్యకావ్యాలు, నవలలు, కథలు, నాటకాలు, శతకాలు, విమర్శా గ్రంథాలు తదితర శతాధిక రచనలు చేసి తెలుగు సాహిత్యానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ, విశ్వనాథ సత్యనారాయణ రాసిన వేయి



పడగలు నవలను మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 1968లో సహస్రఫణ్ పేరుతో హిందీలోకి అనువదించారని, తద్వారా ఆ రచనకు దేశవ్యాప్తంగా మరింత ఖ్యాతి లభించిందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ అంజయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వనిత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉమాదేవి, అధ్యాపకులు కోదండరాములు, రామకృష్ణ, శైలజతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ కు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ పోటీలలో రెండు బహుమతులు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్తా వేదిక సూర్య )



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్లగొండ ఆగస్టు 2026లో జరిగిన రాష్ట్ర స్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ పోటీలలో కళాశాలకు రెండు జిజ్ఞాస బహుమతులు ఉర్దూలో ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ సయ్యద్ సైఫుల్ల కు మొదటి బహుమానం రాగా, బయోటెక్నాలజీ విభాగంలో ప్రాజెక్టు సూపర్వైజర్ పి.పుష్పలత రెండో బహుమతి పొందారు. ఈ బహుమతులు సాధించినందుకు సూపర్వైజర్లకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీనివాసరాజు మరియు కళాశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 114
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యదర్శి మాట్లాడుతూ ఆమె జీవితమంతా బానిస బతుకుల విముక్తి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి ఆమె అని అన్నారు. కార్యక్రమంలో బహుజన కళవేదిక రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీకాంత్, బిఎస్ఎఫ్ జిల్లా నాయకులు రామచందర్, శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు..

### బ్యాంకులో ప్రైవేటీకరణ ఆపాలని ఉద్యోగుల సమ్మె..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య):
దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సెప్టెంబర్ 11న చేపట్టనున్న ఒకరోజు సమ్మెకు సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు ఉద్యోగులకు ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలని, వేతన సవరణ చేపట్టాలని, బ్యాంకుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలు తీసుకున్న రుణాలను పూర్తిగా రికవరీ చేయడంతో పాటు, భారీగా బకాయిలు ఉన్న రుణాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజాధనాన్ని కాపాడాలని కోరారు. అలాగే బ్యాంకు ఉద్యోగులపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రజలకు అవసరమైన బ్యాంకింగ్ సేవలు సకాలంలో అందించేందుకు అదనపు సిబ్బందిని నియమించాలని కురుమూర్తి డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులే ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నాయని, వాటిని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న సమ్మెకు సీఐటీయూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## యూపీఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య):
యూపీఎస్ గురుకుంట పాఠశాలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి దూకుడు శ్రీనివాసులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బోధ నా విధానాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలు, విద్యా ప్రగతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.
పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేం దుకు ఉపాధ్యాయులకు పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జనార్ధన్, హెచ్ఎం జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి..

### ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు..

### మహిళా లోకానికి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 ( వార్తా వేదిక సూర్య):
నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రజక కమిటీ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
రజక కమిటీ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన జెకె ట్రస్ట్ డైరెక్టర్ వి. సుధాకర్ చారి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్రను స్మరించుకున్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ ఐలమ్మ ధైర్యంగా పోరాడారని పేర్కొన్నారు. ఆమె పోరాటం ఒక వర్గానికే పరిమితం కాకుండా మహిళలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఉందన్నారు.
సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఐలమ్మ సాగించిన పోరాటాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఐలమ్మకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నవాబుపేట మండలంలోని నాయకులు, రజకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల వినియోగం అభినందనీయం...

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య ):
పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా చేతుల మీదుగా మట్టి గణపతి ప్రతిమను లయన్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, కల్యాణి ఫౌండేషన్ ఫౌండర్ లయన్ డాక్టర్ అంబటి నటరాజు అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి గణపతుల వినియోగం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కావడంతో పాటు జలచరాలకు హాని కలిగే అవకాశం ఉందని, అందువల్ల మట్టి గణపతులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రజలు పర్యావరణహిత గణపతి ప్రతిమలను వినియోగించాలని, విగ్రహాల నిమజ్జనం విషయంలో కూడా ప్రభుత్వ సూచనలు, పర్యావరణ నిబంధనలను పాటించాలని కోరారు. పర్యావరణాన్ని కాపాడుతూ భక్తి, సంప్రదాయాలను కొనసాగించేందుకు మట్టి గణపతులు చక్కటి ప్రత్యామ్నాయమని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మట్టి గణపతిని స్వీకరించిన లయన్ డాక్టర్ అంబటి నటరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య )
నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గం కోడేరు మండలం బావాయిపల్లి గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా పర్యటించి భూ రీ సర్వే పనులతో పాటు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.
గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. యూనిఫాంలు, పాఠ్యపుస్తకాల పంపిణీలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా, ఎవరికైనా విద్యార్థులకు అందలేదా అనే విషయాన్ని సైతం విద్యార్థుల నుంచి తెలుసుకున్నారు.
అదేవిధంగా గ్రామంలో బడి ఈడు ఉన్న పిల్లలందరూ పాఠశాలలో చేరేలా, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడిని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు గ్రామ సర్పంచ్ సహాయ సహకారాలు తీసుకుని పాఠశాలను మరింత అభివృద్ధి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని, తరగతి గదులు, విద్యార్థుల హాజరు, విద్యార్థుల సంఖ్య, విద్యాబోధనకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనుల పురోగతిని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేలో భాగంగా భూముల హద్దులు, ప్రభుత్వ భూములు, నిరుపయోగ భూములు, వ్యవసాయ భూములు, పట్టా భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రెవెన్యూ రికార్డుల్లోని వివరాలతో పూర్తిగా సరిపోల్చాలని అధికారులను ఆదేశించారు. భూ వివరాల్లో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.
ఈ పర్యటనలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, తహసీల్దార్ ఎం.డి. జమీల్, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్ పరశురాములు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ పాండ్‌లతో రైతులకు బహుళ ప్రయోజనాలు



### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

### నీటి నిల్వతో పాటు కూరగాయలు, తీగజాతి పంటలు, చేపల పెంపకానికి ఉపాగించుకోవచ్చు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ) :
నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం కోడేరు మండలం బావాయిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మికంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. వి.బి.జి. రామ్‌జీ పథకంలో భాగంగా రైతు మహేశ్వరి పొలంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ పనులను కలెక్టర్ పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఫామ్ పాండ్ నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు వాటిని వ్యవసాయ అవసరాలకు సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నీటి నిల్వకు మాత్రమే పరిమితం కాకుండా ఫామ్ పాండ్ చుట్టూ వివిధ రకాల తీగజాతి మొక్కలు, కూరగాయలు సాగు చేసుకోవడంతో పాటు చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని రైతులకు సూచించారు. రైతులు ఫామ్ పాండ్‌లను సమర్థవంతంగా వినియోగించుకొని వ్యవసాయంలో అదనపు ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రైతు మహేశ్వరి భర్త బంగారయ్య పొలంలో 12ఐ12 మీటర్ల పరిమాణంలో రూ.1.13 లక్షల అంచనా వ్యయంతో ఫామ్ పాండ్ నిర్మిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పనులను 15 రోజుల్లోగా పూర్తి చేస్తామని తెలిపారు. పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారు లక్ష్మీకళ భర్త చంద్రయ్య నిర్మిస్తున్న ఇంటి పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలో మొత్తం 14 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, రెండు ఇళ్లు రద్దు అయ్యాయని, మరో రెండు ఇళ్లు ఎల్-3 ఉన్నట్లు, మిగిలిన 10 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రెండో విడతలో భాగంగా గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహకారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ ఎం.డి. జమీల్, సర్పంచ్ పరశురాములు, ఏపీవో, ఈసీ, ఏఈ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల పాత బస్టాండ్‌కు పూర్వవైభవం తీసుకురావాలి

### అసెంబ్లీలో ప్రభుత్వానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి..



మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్తా వేదిక సూర్య):
జడ్చర్ల పట్టణంలోని పాత బస్టాండ్‌ను అన్ని సౌకర్యాలతో పునరుద్ధరించి, అక్కడి నుంచి తిరిగి బస్సుల రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో కొత్త బస్టాండ్‌తో పాటు పాత బస్టాండ్ కూడా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం పాత బస్టాండ్ నుంచి బస్సుల రాకపోకలు లేకపోవడంతో పాతబజార్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బస్సు ఎక్కేందుకు మెయిన్ రోడ్డుకు వెళ్లాల్సి రావడంతో ప్రయాణికులు అదనంగా ఆటో చార్జీలు భరించాల్సి వస్తోందన్నారు.
పాత బస్టాండ్‌ను యథావిధిగా ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, అక్కడి నుంచి నిరంతరం బస్సులు నడిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల పాతబజార్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు.
అదేవిధంగా జాతీయ రహదారి-44 సమీపంలోని కొత్త బస్టాండ్ వద్ద భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని ఎమ్మెల్యే కోరారు. గతంలో బస్సులో తరలిస్తున్న రూ.50 లక్షల నగదు చోరీ జరిగిన ఘటనను సభ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడ సీసీటీవీ నిఘా కారణంగా నిందితులను గుర్తించి పట్టుకోగలిగారని తెలిపారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్త బస్టాండ్ పరిసరాల్లో మరిన్ని సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
జడ్చర్ల ప్రజల ప్రయాణ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేలా పాత బస్టాండ్ పునరుద్ధరణపై ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కోరారు.

# హరిత హోటల్ కంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

### ముందుగా రోడ్లు, తాగునీరు, విద్యుత్, సాగునీటి సమస్యలు పరిష్కరించాలి..

### నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలి..

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరి..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 ( వార్తా వేదిక సూర్య):



జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 445లో 4.12 ఎకరాల ప్రభుత్వ స్థలంలో హరిత టూరిజం హోటల్ ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు చేసిన ప్రతిపాదనపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాలా త్రిపుర సుందరి స్పందించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలకు ముందుగా ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరారు.. హరిత టూరిజం హోటల్ ప్రతిపాదన కంటే రోడ్లు, తాగునీరు, విద్యుత్, సాగునీరు వంటి ప్రజల ప్రాథమిక అవసరాలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. గంగాపూర్ నుంచి బాలానగర్ వరకు సుమారు 28 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులు ప్రారంభమై రెండేళ్లు గడుస్తున్న నేపథ్యంలో పనుల పురోగతిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. నవాబుపేట--కుత్నేపల్లి రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం నిలిచిపోయినందున వాటిని ఎప్పుడు పూర్తి చేస్తారనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని అన్నారు. రాజాపూర్--రంగారెడ్డిగూడ బీటీ రోడ్డు పనులు శంకుస్థాపన దశలోనే ఉన్నాయని, పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితిని మెరుగుపరచాలని, ప్రజలు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సూరారం గ్రామంలో తాగునీటి సమస్యపై దృష్టి సారించి పరిష్కారం చూపాలని కోరారు. విద్యుత్ సరఫరా మెరుగుదలకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు.. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను వేగంగా పూర్తి చేయాలని, రైతులు, నిర్వాసితులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని బాలా త్రిపుర సుందరి కోరారు. నియోజకవర్గంలో ప్రతిపాదించిన విద్యాసంస్థల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచేందుకు అన్ని మండలాల్లో పరిశ్రమలను ప్రోత్సహించాలని సూచించారు. పోలేపల్లి గ్రామంలో మహిళా భవన్ నిర్మాణ స్థలంపై స్థానికుల అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కరించిన అనంతరం పనులు చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వారానికి మూడు రోజులు క్యాంపు కార్యాలయంలో ఉంటానని ఇచ్చిన హామీపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు.
"ముందు ప్రజలు.. తర్వాత పర్యాటకం"...
అసెంబ్లీలో జడ్చర్ల నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు సాధించేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు, నిధుల సమస్యలను పరిష్కరించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు.
కొత్త పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ప్రారంభించిన పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కూడా అభివృద్ధిలో ముఖ్యమైన అంశమని బాలా త్రిపుర సుందరి పేర్కొన్నారు. "ముందు ప్రజలు.. తర్వాత పర్యాటకం" అనే విధానంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరారు.



# మహబూబ్‌నగర్

## రమేష్‌రెడ్డి పార్థివ దేహానికి ఎర్ర శేఖర్ నివాళి

### కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య ):
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం చిన్నవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ఆర్. రమేష్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గురువారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు...

### ఐలమ్మ ధైర్యసాహసాలను స్ఫూర్తిగా తీసుకోవాలి ..

### మహబూబ్‌నగర్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ధీరవనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో ఆమె విగ్రహానికి పాలమూరు ఎంపీ డీకే అరుణ,జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, మేయర్ మమత, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ నిజాం పాలన, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటాన్ని స్మరించుకున్నారు. భూమి, జీవన హక్కులు, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా, మేయర్ మమత, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు కిరణ్ కుమార్ రెడ్డి, జ్యోతి, రజక సంఘం జిల్లా నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### - ఘటనాస్థలిని పరిశీలించిన జిల్లా ఎస్పీ..

### భూత్పూర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో మంటలు అదుపు -- ట్రాఫిక్ పునరుద్ధరణ..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య ):
భూత్పూర్ సమీపంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ వద్ద జాతీయ రహదారి-44పై గురువారం తెల్లవారుజామున యూపీ 77 బిఎన్ 7458 నంబర్ గల మేకల లోడ్ తో వెళ్తున్న వాహనం అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న సూచిక బోర్డును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఢీకొన్న ప్రభావంతో సూచిక బోర్డు రహదారికి అడ్డంగా పడిపోగా, వాహనం ఇంధన ట్యాంక్ దెబ్బతినడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం క్యాబిన్‌లో డ్రైవర్‌తో పాటు ముగ్గురు వ్యక్తులు ఉండగా, డ్రైవర్‌కు తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో స్థానిక భూత్పూర్ పోలీసులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరికి ఎలాంటి గాయాలు కాలేదు.మేకలతో ఉన్న వాహనం లోపల మరో వ్యక్తి ఉండగా, మేకలన్నీ ఒక్కసారిగా అతనిపై పడిపోవడంతో బయటకు రాలేక మంటల్లో చిక్కుకుని మృతి చెందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ప్రమాదంలో పెద్ద సంఖ్యలో మేకలు మృతి చెందాయి. సమాచారం అందుకున్న వెంటనే భూత్పూర్ పోలీసులు, స్థానిక పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రహదారికి అడ్డంగా పడిన సూచిక బోర్డును పోలీసులు వెంటనే తొలగించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి జాతీయ రహదారి-44పై వాహనాల రాకపోకలను త్వరితగతిన పునరుద్ధరించారు. ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ డి.జానకి ఘటనాస్థలిని పరిశీలించి, ప్రమాద పరిస్థితులను, సహాయక చర్యలను సమీక్షించారు. బాధితులకు అవసరమైన వైద్య సహాయం అందించాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, భోత్పూరు సబ్ ఇన్స్పెక్టర్ నాగన్న, మూసాపేట సబ్ ఇన్స్పెక్టర్ వేణు, అగ్నిమాపక సిబ్బంది మరియు స్థానిక పోలీసులు ఉన్నారు.

## యన్మన్ గండ్లలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ధీరవనిత, బహుజన ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వర్ధంతిని నవాబుపేట మండలం యన్మన్ గండ్ల గ్రామంలో ఘనంగా 41 వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎం. రంజిత్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ హనుమంతు నాయక్ అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, చాకలి ఐలమ్మ సంఘం యువకులు, ఎర్ర రామస్వామి, చెలిమి వెంకటేష్, రవి, వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ రఘువీర్, పంచాయతీ సెక్రెటరీ సుష్మ, నాగరాజు, శేఖర్, చెన్నయ్య, రమేష్, ఆంజనేయులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మకు నివాళులర్పించారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## డ్రోన్ కెమెరాలతో అడవిలో తప్పిపోయిన వ్యక్తి గుర్తింపు

### రెండు రోజులుగా కొండ చరియల మధ్య చిక్కుకున్న వ్యక్తిని సురక్షితంగా రక్షించిన పోలీసులు..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య):
అడవిలో తప్పిపోయి కొండ చరియల మధ్య చిక్కుకుపోయిన వ్యక్తిని డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు సురక్షితంగా రక్షించారు. ప్రత్యేక పోలీసు బృందాలు, ఏఆర్ స్పెషల్ పార్టీ సిబ్బంది సమన్వయంతో చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ విజయవంతమైంది. కోయిలకొండ మండలం ఆచార్యపూర్ గ్రామానికి చెందిన జాజలి కృష్ణయ్య ఈ నెల 8న ఉదయం మేకలను మేపేందుకు గ్రామ శివారులోని అటవీ ప్రాంతానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కృష్ణయ్య తల్లి జాజలి మంగమ్మ ఫిర్యాదు మేరకు 9వ తేదీ రాత్రి కోయిలకొండ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి.జానకి వెంటనే స్పందించి, కృష్ణయ్య ఆచూకీ కోసం అన్ని రకాల వనరులను వినియోగిస్తూ ముమ్మరంగా గాలింపు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలు, ఏఆర్ స్పెషల్ పార్టీ సిబ్బంది దట్టమైన అటవీ ప్రాంతంలో విస్తృతంగా గాలింపు చేపట్టారు. అటవీ ప్రాంతంలోని కొండలు, లోయలు, ప్రమాదకర ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని డ్రోన్ కెమెరాల సహాయంతో గాలింపు చేపట్టగా.. కృష్ణయ్య కొండ చరియల మధ్యలోని లోయ ప్రాంతంలో చిక్కుకుపోయినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ప్రత్యేక బృందాలు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి కృష్ణయ్యను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.



# యాదాద్రి భువనగిరి

# ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలి

**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 10 వార్తా వేదిక సూర్య:** భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని బోనగిరి మండలం నమాతుపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ లులి మాట్లాడుతూ భూస్వామ్యదోపిడీకి, నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచి పేదలు,బలహీన వర్గాల కోసం ఐలమ్మ గారు చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సమానత్వం ఆత్మ గౌరవం కోసం మైలమ్మ చూపిన తెగువ నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. అగ్రకులాల స్త్రీలు దొరసానులు తమను కూడా దొర అని ఉత్పత్తి కులాల చేత పిలిపించుకునే సంస్కృతికి చమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు తమను దూరాన్ని పిలువను ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారని అన్నారు. భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొర ఎవడు నా ప్రాణం పోయాకై పంట భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అనేక రకాలుగా ఐలమ్మ కుటుంబం నష్టపోయినప్పటికీ ఆ కుటుంబం ఎర్రజెండ్లను వీడలేదన్నారు. ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏ విధంగా నష్టపెట్టగలడు అని తనలో తాను ప్రశ్నించుకున్నది నీ దొరడు ఏం చేస్తాడురా అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేతభూని గుండాలను తరిమి కొట్టిందని, ఐలమ్మ భూ పోరాట విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారన్నారు అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు ఐలమ్మ భూ పోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు 4000 మంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు 10 లక్షల ఎకరాల భూమి పంపకం



జరిగిందన్నారు. ఆనాడు భూస్వాములు, దేశ్ముకులు, పోలీస్ పటేల్లు,దోపిడిదారులకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటాన్ని కొందరు మనువాద శక్తులు ఈ పోరాటం రెండు మతాల మధ్యన జరిగిన పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్నాం న్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలు, రైతాంగం, చేతువృత్తిదారులందరూ వారి వారి సమస్యల పైన పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జిట్టా అంజిరెడ్డి, ఐతరాజు కిష్టయ్య, ఐతరాజు బుచ్చయ్య, మాటూరి కవిత, ఐతరాజు సావిత్రమ్మ, కంబాలపల్లి యాదగిరి, బత్తిని వెంకటేష్, ఎల్లంల వెంకటేష్,సుర్పంగ ప్రకాష్,అల్లునూరి నర్సింహా, అల్లునూరి బిక్షపతి,తునికి ముత్యాలు,మారగాని కమలాకర్,ఎల్లంల ఐలయ్య, ఎల్లంల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**బొమ్మలరామారం సెప్టెంబర్ 10 వార్తా వేదిక సూర్య.** :యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం కేంద్రం తో పాటు చీకటి మామిడి గ్రామంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మలరామారం సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ చీకటిమామిడి సర్పంచ్ తిరుమణి నాగరాజు గౌడ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ బాల నరసింహ, పోల గౌనీ వెంకటేష్ గౌడ్, నాయకులు చీర సత్యనారాయణ, కుశంగల సత్యనారాయణ, బోనం కూర మల్లేష్,ఉప సర్పంచ్లు జూపల్లి భూమయ్య, ఏల్లబోయిన జంగయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు జూపల్లి శ్రీకాంత్ నాయకులు ముదిగొండ శ్రీనివాస్ ఎడిజర్ల భూపాల్ జూపల్లి భరత్. జుపెల్లి జంగయ్య, జూపల్లి పాండు, జూపల్లి లింగం, సునీత విజయరాములు, లింగయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్‌లో ‘మారెమ్మ’ సందడి

**- ప్రేక్షకుల స్పందన తెలుసుకున్న చిత్ర బృందం**

**- తెలంగాణ పల్లె సంస్కృతికి అద్దం పట్టిన ‘మారెమ్మ’కు విశేష ఆదరణ.**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 10 వార్తా వేదిక సూర్య**

చౌటుప్పల్‌లో ‘మారెమ్మ’ సినిమా సందడి నెలకొంది. తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సినిమా ప్రదర్శితమవుతున్న థియేటర్లను చిత్ర బృందం సందర్శించి ప్రేక్షకుల అభిప్రాయాలను నేరుగా తెలుసుకుంది.హీరోయిన్ దీప బాలు, నిర్మాత



బండారు మయూర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కుషన్ రెడ్డి, సందీప్ రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులు చౌటుప్పల్‌లోని థియేటర్‌కు వెళ్లి ప్రేక్షకులతో ముచ్చటించారు. సినిమా ఎలా ఉందో, కథనం,



పాత్రలు, నటీనటుల ప్రదర్శనపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేక్షకు లు ‘మారెమ్మ’ కథ, గ్రామీణ నేపథ్యం, తెలంగాణ సంస్కృతిని సహజంగా చూ పించిన తీరు తమను ఆకట్టుకు న్నాయని తెలిపారు.పల్లె ప్రజల జీవన విధానం, వారి నమ్మకాలు, ఆచార వ్యవహారాలను కథలో భాగంగా మలచిన విధానం బా గుందని ప్రేక్షకులు ప్రశంసిం చారు. ముఖ్యంగా సినిమాలోని పాత్రలు సహజం గా ఉండటం, కథనం ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్లడం, భావోద్వేగ సన్నివేశాలు ఆకట్టుకోవడం వంటి అంశాలను వారు ప్రస్తావించారు.ఈ సందర్భంగా నిర్మాత బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ, ‘మారెమ్మ’ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ పల్లె సంస్కృతిని, గ్రామీణ జీవితంలోని భావోద్వేగాలను ప్రేక్షకులకు చేరువ చే యాలనే ఉద్దేశంతో సినిమాను రూపొంది ంచామని తెలిపారు. ప్రేక్షకుల స్పందన తమకు మరింత ఉత్సాహాన్ని ఇస్తోందని పేర్కొన్నారు.చిత్ర బృందం థియేటర్లను సం దర్శించి ప్రేక్షకుల ను కలుసుకోవడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. సినిమా విజయ వంతంగా ప్రదర్శితమవు తుండటంతో హీరోయిన్ దీప బాలు, నిర్మాత బండారు మయూర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కుషల్ రెడ్డి, సందీప్ రెడ్డి సహా చిత్ర యూనిట్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# వినాయక మండపాలకు ఉచిత కరెంటు ఇవ్వాలి

**బొమ్మలరామారం సెప్టెంబర్ 10 వార్తా వేదిక సూర్య.**



బొమ్మలరామారం రాబోయే వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల ఉచితంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ. రంగా రామ గౌడ్ బిజెపి ఎండోమెంట్స్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్. ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలందరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో కూడిన పాటలను మాత్రమే వినియోగించాలని సినిమా పాటలను నిషేధించాలని భక్తులను సూచించారు.

# మాదిగల హక్కుల పోరాటానికి కొత్త సారథి

**- ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కేదాసి మోహన్ మాదిగ కు ఘన అభినందనలు**



**భువనగిరి సెప్టెంబర్ 10, వార్త వేదిక సూర్య :**మాదిగల హక్కులు, సామాజిక న్యాయం కోసం సాగుతున్న పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంస్థ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కేదాసి మోహన్ మాదిగకు నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్యను, నూతన రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ మాదిగను కలిసి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర నాయకులు బోట్ల శంకర్ అభినందనలు తెలిపారు. మాదిగ సమాజానికి జరుగుతున్న అన్యాయాలపై రాజీలేని పోరాటం సాగించాలని, హక్కుల సాధనలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.సామాజిక న్యాయం కోసం పోరాటమే లక్ష్యంగా..నూతన నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని క్షేత్రస్థాయిలో మరింత విస్తరించి, మాదిగల హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని నాయకులు స్పష్టం చేశారు. అణగారిన వర్గాల హక్కులను నిర్లక్ష్యం చేసే విధానాలను ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ పాల్గొని కేదాసి మోహన్ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు.

# స్పీకర్ ను అవమాన పర్చడం బిఆర్ఎస్‌కు తగదు

**మోత్కూరు, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య):** రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను, టిఆర్ఎస్ ఎమ్మెల్సీ, తాత మధు ఆ పార్టీ నేతలు అవమానకర వ్యాఖ్యలను బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కొంపల్లి గణేష్ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని కించపర్చడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని అన్నారు. దళిత సంక్షేమానికి పాటుపడుతుందని చెబుతూనే దళిత స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడటం బీఆర్ఎస్ అహంకార రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.తాతా మధు



చేసిన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. క్షమాపణలు చెప్పని యెడల ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలకై పోరాటానికి యువత సిద్ధం కావాలి

**- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ డిమాండ్**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 10 వార్తా వేదిక సూర్య:** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) మహాసభ చౌటుప్పల్ మండలంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై చర్చించారు.మహాసభలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ.. యువత ఎదుర్కొంటున్న సమస్యల





పరిష్కారానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారం కోసం యువత ఐక్యంగా ఉద్యమించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని డీవైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ,కౌడి సురేష్,దయ్యాల మల్లేష్, ఎండి. సలీం డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నం శ్రీకాంత్ పల్లె శివకుమార్, గండని లక్ష్మీపతి, బోదాస్ నరేష్, నత్తి నరేష్, జంగిలి సాయి, బాలెం నరేష్, బర్రె రాజు, బర్రె శశి తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ తొలి భూ పోరాటానికి పేదల పక్షాన ప్రతీకగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చాకలి (చిట్యాల ) ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.గురువారం స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఐలమ్మ 41వ,వర్ధంతిని పురస్కరించుకొని బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజం పరిపాలనలో భూస్వాములు, పెత్తందారులు పేద ప్రజలను పీడిస్తూ వేధిస్తున్న క్రమంలో తన ధైర్యశాలిగా పేదల పక్షాన అండగా నిలబడ్డారని ఆమె సేవలను కొనియాడారు దొరలు, రజాకార్లను ఆగడాలను పోరును ఎదిరించిన బహుజన వీరవనిత ఐలమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు పురుగుల శ్రీనివాస్, మహేష్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు. రజక వృత్తిదారుల

సంఘం ఆధ్వర్యంలో........ .చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి మైసయ్య, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి లక్ష్మయ్య, కూసంపల్లి యాకయ్య, ఉపాధ్యక్షులు కూసంపల్లి



సోము నర్సయ్య కోశాధికారి కూసంపల్లి ఉపేందర్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ బొడ్డుపల్లిశివాజీ,రాములమ్మ, లక్ష్మి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో........**

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని గురువారం మండలంలోని పాలడుగు గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుల్ల రమేష్, పట్టణ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, స్థానిక నాయకులు చింత కింది సోమరాజు,వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి నర్సయ్య,,పబ్బు చంద్రయ్య రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పోషక.ఆహారం తీసుకోవాలి



**మోత్కూరు, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య):** గర్భిణీ స్త్రీలు పోషక ఆహారం తీసుకోవాలని మండలంలోని వాటిమట్ల సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి కోరారు. పాటిమట్ల అంగన్వాడి కేంద్రంలో 9వ జాతీయ పోషణ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ లోపం లేకుండా ఐరన్ ఎక్కువగా ఉండే ఆకుకూరలు, పాలు, గుడ్లు, ఎక్కువగా తీసుకోవాలని, పిల్లలకు కూడా పోషణ లోపం లేకుండా బాలామృతం, ఆకుకూరలు, ప్రతిరోజు పప్పు దినుసులు పెట్టాలని తల్లులకు సూచించారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలందరూ ప్రభుత్వం అందిస్తున్న 0 ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ హాస్పిటల్ లోనే నార్మల్ డెలివరీ మొగ్గు చూపాలన్నారు. అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసారం వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎం పుష్పలత, వివో సభ్యులు బండి మానస,అనిత ఆశా వర్కర్ రేణుక, ఏఎన్ఎంలు అంజమ్మ గర్భిణీలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు. మోత్కూరులో....... పోషణ మాసం బాగంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ,అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ నాజి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, 0బి6 సంవత్సరాల పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ ఎల్ శోభ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు క్షేత్ర పర్యటన

**మోత్కూరు, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య);**




మోత్కూరు భవిత కేంద్రంలోని దివ్యాంగ పిల్లలకు క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం రామోజీ ఫిలిం సిటీ సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులచే ఏర్పాటుచేసిన ఈ పర్యటనలో మోత్కూరు గుండాల ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాలకు చెందిన సుమారు 30 మంది దివ్యాంగ విద్యార్థులను తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ పర్యటన ద్వారా విద్యార్థులలో నూతన ఉత్సాహం పెంపొందించిందని తెలిపారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 114 || శుక్రవారం || సెప్టెంబర్, 11, 2026



# యాదాద్రి భువనగిరి

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**చౌటుప్పల్ సెప్టెంబర్ 10 వార్తావేదిక సూర్య.** తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి గురువారం రోజున చౌటుప్పల్ మండలం రజక సంఘం మరియు చౌటుప్పల్ మున్సిపాలిటీ రజక సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణం లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండల రజక సంఘం అధ్యక్షులు బాతరాజు యాదగిరి, చౌటుప్పల్ మున్సిపాలిటీ రజక సంఘం అధ్యక్షులు కానుగు బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను సిద్ధాంతాలను సాధించాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దీ=నా చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి , కేతరాజు అచ్చయ్య, బొల్లారం లక్ష్మీనారాయణ, రావుల స్వామి, మండల ప్రధాన కార్యదర్శి శామకూర యాదయ్య, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మలిగే బాలకృష్ణ, ముదిగొండ వెంకటేశం, కానుగు శివకుమార్, పెడగంటి లింగస్వామి, మలిగే నరసింహ, మలిగే కృష్ణ, పాలమాకుల నర్సింగరావు, కానుగు శేఖర్, మలిగే శ్రీను, బాతరాజు దశరథ, మలిగే చంద్రయ్య, బాతరాజు యాదయ్య, మలిగే శంకర్, ఎలకరాజు అంజయ్య, అయితరాజు లక్ష్మయ్య, రావుల ముత్యాలు, బాతరాజు వెంకటేశం, గరిసె నరసింహ, బాతరాజు అశోకు, మరియు చౌటుప్పల్ మండల మరియు మున్సిపాలిటీ రజక సోదరులు తదితరు లు పాల్గొన్నారు.

# వలిగొండలో చాకలి ఐలమ్మ వర్ధంతి



**వలిగొండ; సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య )** సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఉద్యమకారుల ఫోరం నాయకులు మరియు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి పట్టణ కేంద్రంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఇట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన వీరవనిత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ శక్తి ధైర్యశాలి అని కొనియాడారు. వీర నారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉద్యమకారుల సంఘం నాయకులు క్రిస్టఫర్, మాజీ ఉపసర్పంచ్ పబ్బు సురేందర్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బోడిగే సుదర్శన్, ఎలిమినేటి సత్యనారాయణ, మైసోళ్ళ లక్ష్మీనర్సు, యాదగిరి, లక్ష్మయ్య, ఎండి కాసిం, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

**- భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆమె పోరాటం చిరస్మరణీయం**

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 10: ,వార్త వేదిక సూర్య :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాతగా, సామాజిక ఆధునిక పరిణామాలకు మార్గదర్శకంగా నిలిచిన ధైర్యశాలిగా ఆమెను కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని ఆమె ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది, ప్రజా పోరాటాలకు నిరంతరం స్ఫూర్తిని అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వివరాలను ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

**- సీఐ వెంకటేశ్వర్లు.**



**మోత్కూరు, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య);** గణేష్ మండపాల వివరాలను పోలీస్ శాఖ ఆన్ లైన్ లో పోర్టల్ లో నమోదు చేసుకోవాలని మోత్కూరు సీఐ సి.వెంకటేశ్వర్లు కోరారు. గురువారం గణేషు ఉత్సవాలు శాంతి సమావేశం కమిటీ స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో వినాయక చవితి నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండపాల వద్ద ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించి అవసరమైన అనుమతులు ఎన్ ఓ సి తీసుకోవాలని, మండపాలు ఊరేగింపుల వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు. డీజే లకు అనుమతి లేదని, సౌండ్ బాక్స్, లౌడ్ స్పీకర్లకు అవసరమైన అనుమతి తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వైరింగ్, విద్యుత్తు పరికరాల విషయంలో జాగ్రత్త పాటించాలన్నారు. మండపాల వద్ద నిరంతరం ఒక వాలీంటర్ ఉండాలని, ఏదైనా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తే ముందుగా పోలీసులు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ గణేష్ ఉత్సవాలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ వెంకన్న,హెడ్ కానిస్టేబుల్ నర్సింహ్మా గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొ

# వంట వివరాలకు డిజిటల్ క్రాప్ సర్వే



**మోత్కూరు, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య):** రైతుల పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమాన్ని మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ధర్మపురంలో మండల వ్యవసాయ అధికారిని (ఏ ఓ) వద్దేమాన్ కీర్తి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున ప్రైవేట్ సర్వేయర్లను గుర్తించి వారిద్వారా పంటల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు ప్రైవేట్ సర్వేయర్ ప్రతి సర్వే నెంబర్ వద్దకు వెళితే అక్కడ ఆప్ ఓపెన్ అయి పంటను రెండు ఫోటోలతో అప్ లోడ్ చేయగా పంట రకం విస్తీర్ణం నమోదు చేయబడతయని పేర్కొన్నారు. నమోదు అయిన ట్టువంటి రైతులకు సంక్షిప్త సమాచారం మెసేజ్ రూపంలో సంబంధిత రైతుకు చేరుతుందన్నారు. ఈ సర్వే నిర్వహించే సమయంలో సంబంధిత రైతు అందుబాటులో ఉండి పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సంక్షిప్త సమాచారం తమ మొబైల్ కు రాగానే మూడు రోజుల లోపు ఏదైనా మార్పు ఉన్నచో సంబంధిత ఏఈఓ ను సంప్రదించాలని సూచించారు. దాచారం గ్రామ రైతులకు మండలం అడ్డగూడూరుగా మెసేజ్ రావడంతో...... మండలంలోని దాచారం గ్రామ రైతులకు మండలం మోత్కూరు కాకుండా అడ్డగూడూరు చూపిస్తుందని, అనాజిపురంకు ఉదయ్ కిరణ్, బుజిలాపురం మమత, మోత్కూరు కొమురయ్య, రాజు,పనకబండ పాండురంగం ,పాటిమట్ల సాయికుమార్, దాచారం శ్రీను, సదర్శాపూర్ మహేష్, కొండగడప శ్రీను, దత్తప్పగూడెం సత్యనారాయణ, ముషిపట్ల అఖిల,పాలడుగు సత్యనారాయణ పొడిచేడు శ్రీశైలం గ్రామాలకు సర్వేయర్ గా కొనసాగుతారని పేర్కొన్నారు. ఏదైనా సందేహం ఉన్నప్పుడు సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సింహప్రసాద్, ప్రైవేట్ సర్వేయర్ కొమురయ్య రైతులు పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి రోటరీ క్లబ్ చేయూత

**- నలుగురు మహిళలకు రూ.30 వేల విలువైన కుట్టుమిషన్లు ఉచిత పంపిణీ**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 10 ,వార్త వేదిక సూర్య :** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. భువనగిరిలోని వైయస్సార్ గార్డెన్స్ వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో నలుగురు మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. కేపాల్ బోన్స్ సెట్టింగ్స్ సెంటర్, ఔషాపూర్ అధినేత డా. ఏంపల్ల బుచ్చిరెడ్డి దాతృత్వంతో ఒక్కొక్కరికి సుమారు రూ.30,000 విలువైన కుట్టుమిషన్లను అందించారు. మహిళలకు స్వయం ఆర్థిక తోడ్పాటు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కాకతీయ రీజియన్ చైర్మన్ మెంబర్‌షిప్ డా. ఏంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ పకీర్ కొండల్ రెడ్డి, భువనగిరి క్లబ్ అధ్యక్షుడు ఎంఏ రహీం, సోషల్ మీడియా చైర్మన్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కొంతం పద్మా రెడ్డి, భువనగిరి క్లబ్ అధ్యక్షుడు కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, కొమ్మిడి రవీందర్ రెడ్డి, ఎండి హనీఫ్ మేమన్, కరిపే నర్సింగ్ రావు, సీనియర్ సభ్యులు ఎస్పీ ఉపేందర్ రావు, బలిసిగురి యాదగిరి తదితరులు పాల్గొన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు గోపి చంద్రకళ, బండిరాల మానస, ఎర్ర ఇందిర, ఎడ్ల సహజలు రోటరీ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అందించిన కుట్టుమిషన్లతో స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# గాయత్రీ కళాశాలలో ప్రెస్సర్స్ పార్టీ

**- లక్ష్యసాధనకు కృషి చేయాలి.. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి**

**కరస్పాండెంట్ ఎస్‌బీ మల్లేశం**




**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు గురువారం స్థానిక వైఎస్ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా ప్రెస్సర్స్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్‌బీ మల్లేశం మాట్లాడుతూ.. విద్యార్థులు తమ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. చదువులో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల నృత్యాలు, వినోద కార్యక్రమాలు హాజరైన వారిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేణురెడ్డి, నవీన్, పట్టాభి, రమేష్, స్టీఫెన్, పావని, సత్యనారాయణ, శ్రావణి, నాగయ్య, మురళి, శివరంజని, ప్రియాంక పాల్గొన్నారు.

# దళిత సమాజానికి తక్షణమే కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 10 ( వార్త వేదిక సూర్య):** ప్రజాస్వామ్య వ్యవస్థలో కుల పిచ్చితో రాష్ట్రంలో దళితులను రెచ్చగొట్టి యావత్ దళితుల ఆత్మగౌరవాన్ని కించపర్చాలని ఉసిగొల్పిన మాజీ ముఖ్య మంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తక్షణమే దళిత సమాజానికి క్షమా పణలు చెప్పాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ బాల రాజు గౌడ్ డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలరాజు గౌడ్ మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో దళితుల దప్పు లేనిదే తెలంగాణ ఉద్యమం లేదనే విషయం మరవొద్దన్నారు. 2014 ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తానే ముఖ్యమంత్రి సీట్లో కూర్చొని దళితులను దగా చేసిన ఘనుడు కెసిఆర్ నేనని అన్నారు. కేసిఆర్ నిజంగా దళితుల పట్ల గౌరవం కల్గిన నాయకుడైతే తన ఫామ్ హౌస్ వద్ద దళితులు నిరసన తెల్పిన ప్రదే శాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయించిన ఘటనపై వెంటనే స్పందించి,ఈ దుర్మార్గపు చర్యలకు పాల్పడిన తమ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవడంతో పాటు యావత్ దళిత సమాజానికి తక్షణమే క్షమా పణలు చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్,మండల నాయకులు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, బద్దం నాగార్జున్ రెడ్డి,గడ్డం సోమనర్సయ్య, లెంకల వేణు,గనగాని నర్సింహా, గడ్డం లక్ష్మయ్య, కందుకూరి మురళి, సూరారం నవీన్,ఎస్ కే సజీద్,ఎడ్ల భగవంత్,రంగారెడ్డి,జిట్టలక్ష్మయ్య, కోమటి జనార్దన్, ఆలకుంట్ల రాజు,ఆలకుంట్ల నర్సింహా, కురిమేటి సైదులు,కురిమేటి విక్రమ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీత సొసైటీ ఎన్నికల బరిలో 16 మంది

**- 3 నామినేషన్లు ఉపసంహరణ.**

**మోత్కూరు, సెప్టెంబర్ 10 (వార్త వేదిక సూర్య)** మోత్కూరు గీత కార్మిక సంఘం ఎన్నికలకు సంబంధించి మొత్తం 19 నామినేషన్లు రాగా , 3 నామినేషన్లు ఉపసంహరించుకోగా 16 మంది బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారి, కో ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ వి విజయ్ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 7 జనరల్ స్థానాలకు 13 మంది, 2 మహిళ స్థానాలకు ముగ్గురు పోటీలో ఉన్నట్లు 16 మందికి ఎన్నికల గుర్తులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల15 న స్థానిక గీత కార్మిక సంఘం భవనంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

# పవిత్రాత్మ హైస్కూల్లో మండల స్థాయి వాలీబాల్ క్రీడలు

**వలిగొండ: సెప్టెంబర్ 10 ( వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పవిత్రాత్మ హై స్కూల్ లో గురువారం 70 వ, ఎస్ జి ఎఫ్ ఐ - 2026 మండల స్థాయి వాలీబాల్ క్రీడలను మండల విద్యాధికారి ఎస్ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైనవని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. 17 సంవత్సరాల బాలుర వాలీబాల్ ప్రథమ బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్ , ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ టేకుల సోమవారం విద్యార్థులకు లభించింది. 14 సంవత్సరముల బాలుర విభాగంలో ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ పులిగిల్ల,ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ వెలువర్తి విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో పవిత్రాత్మ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్. సవిత, యాదాద్రి జిల్లా ట్రస్మా అధ్యక్షులు పాలకూర వెంకటేశం, వివిధ పాఠశాలల పిడి లు , పీఈటీ లు చండీదాస్, స్వామి రాజ్, మల్లేశం, సంధ్యారాణి, రాంప్రసాద్, మహేష్ ,జయ రాణి ,ఐలయ్య, పాల్, పరశు రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**